

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 22, ఆగస్టు 2026 — 16 పేజీలు



నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్..

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

రెవెన్యూ, గృహ నిర్మాణం, ఐ,పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీకి మోలిక వసతుల కల్పనకు తొలి దశలో రూ.32 కోట్లు..

రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశం

కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

భూ రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.. ఏడాదిన్నరలో రీ సర్వే పూర్తి

అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు.. నకిలీ పాస్ పుస్తకాలు రద్దు..

ధర్మపురి రెవెన్యూ డివిజన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి మంత్రి అడ్లూరి..

నూకలపల్లి కాలనీని అన్ని మోలిక వసతులతో అభివృద్ధి చేయాలి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

2 లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ అని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సి.సి.ఎల్.ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎం.డి. గౌతమ్, వెలమ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింగరావు, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తదితరులతో కలిసి మంత్రి పాల్గొన్నారు.



2లో

డబ్బులు ఉంటేనే పదవులు వస్తాయా?

పలుకుబడి ఉంటేనే రాజకీయాలు చేయాలా?

ఏమీ లేని వారు జెండాలు మోసుడేనా?

పలు పార్టీల్లో ఎదురీదుతున్న సామాన్య కార్యకర్తలు

చొప్పదండి,ప్రభాతవార్త: రాజకీయాలంటే పార్టీ జెండాలు మోసి ఎన్నికల నుండి మొదలుకొని పార్టీ అధికారంలోకి వచ్చేవరకు అన్ని కోల్పోయి పార్టీకి అన్ని తామే అయి జేజేలు కొట్టి గొప్పలు కొట్టి బట్టలు చింపుకొని చినిగిన బట్టలతో పార్టీ సిద్ధాంతాలే తమ ఇంటి ప్రయోజనాల కంటే ఎక్కువగా నమ్మి నాయకులను గెలిపించి అధికారంలోకి తీసుకు వస్తే తీరా అధికారంలోకి వచ్చాక అప్పటివరకు అధికార పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారు అకస్మాత్తుగా అధికార పార్టీలో చేరి కుటిల నీతితో ప్రతినిధుల పక్కన చేరి పార్టీ నామినేటెడ్ పదవులే లక్ష్యంగా పావులు కదుపుతూ ముందుకెళ్లి నామినేటెడ్ పదవులను చేజిక్కించుకుండడం నేటి రాజకీయాల్లో ఆనవాయితీగా కొనసాగుతూనే ఉంది.

వైభవంగా సామూహిక

వరలక్ష్మీ కుంకుమ పూజలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: శ్రావణ మాసం వరలక్ష్మీ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ కుంకుమ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొలిచాల సతీశ్ శర్మ ఆధ్వర్యంలో, దేవాలయ కమిటీ అధ్యక్షులు, సభ్యుల సౌజన్యంతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.



2లో



2లో

పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంచేందుకు క్రీడలు దోహదం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

గోదావరిఖని ఆర్‌సీఓ క్లబ్‌లో కాళేశ్వరం జోన్ పోలీస్ క్రీడా పోటీలు ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ విధుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం, జట్టు స్ఫూర్తి ఎంతో ముఖ్యమని రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిశోర్ ఝా అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఆర్‌సీఓ క్లబ్‌లో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 క్లస్టర్ సీ కాళేశ్వరం జోన్ పోలీస్ క్రీడా పోటీలను సీపీ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

రెవెన్యూ, గృహ నిర్మాణం, ఐ,పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీకి మౌలిక వసతుల కల్పనకు తొలి దశలో రూ.32 కోట్లు..

రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశం

కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

భూ రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.. ఏడాదిన్నరలో రీ సర్వే పూర్తి

అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు.. నకిలీ పాస్ పుస్తకాలు రద్దు..

ధర్మపురి రెవెన్యూ డివిజన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి మంత్రి అడ్లూరి..

నూకలపల్లి కాలనీని అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయాలి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ అని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం జగిత్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సి.సి.ఎల్.ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎం.డి. గౌతమ్, వెలమ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడ నరసింగరావు, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తదితరులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని, సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఆర్డీవో కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై నిర్లక్ష్యం చేసిందని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి దశలో రూ.32 కోట్లతో తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రెండో దశలో పాఠశాల ఏర్పాటు కోసం త్వరలోనే నిధులు విడుదల చేస్తామని చెప్పారు.నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. కాలనీలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2008లో పునాది వేసిన కాలనీలో 18 సంవత్సరాల తర్వాత ప్రజలకు అవసరమైన సౌకర్యాలతో ఇళ్లు అందించగలిగామని చెప్పారు.కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మరోసారి పత్రికా ప్రకటన ఇచ్చి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలకు ఇళ్లు అందించేందుకు ఎలాంటి ఆందోళనలు, పోరాటాలు అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు.

భూ రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

భూ రీ సర్వే ద్వారా రాష్ట్రంలోని అన్ని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వేను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి భూ రీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో కూడా ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే అనంతరం అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ పాస్ పుస్తకాలను గుర్తించి రద్దు చేస్తామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు ప్రయోజనాలు పొందేందుకు అర్హత లేని వారికి, నకిలీ పాస్ పుస్తకాల ఆధారంగా ప్రయోజనాలు అందిన



పరిస్థితులు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. భూ రీ సర్వే అనంతరం నిజమైన రైతుల హక్కులను పరిరక్షిస్తూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో పెండింగ్ పనులు పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించేందుకు రూ.72 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పాత, ప్రస్తుతం వినియోగంలో లేని ట్రాక్టర్ ఉన్న కారణంగా కొందరు అర్హులు నష్టపోతున్నారని తెలిపారు. అలాంటి అర్హులైన కుటుంబాలకు నిబంధనల్లో సడలింపు కల్పించాలని రెవెన్యూ మంత్రిని కోరారు.ధర్మపురి ప్రజల చిరకాల కోరిక అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, ధర్మపురిలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేయాలని మంత్రి పొంగులేటిని కోరారు. మాల్యాల మండలంలో చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం రూ.18 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. కాలనీలో ప్రాథమిక పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.కాలనీలో రహదారులు, చర్చ్, ఆలయం, మసీదు, రేషన్ దుకాణం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. నూకలపల్లి కాలనీని మున్సిపాలిటీలో విలీనం చేయడానికి చర్యలు తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ నగర్, నూకలపల్లిని జగిత్యాల పట్టణంలో విలీనం చేయాలని కోరారు.జిల్లాలోని సుమారు 100 మంది సీనియర్ జర్నలిస్టుల కోసం జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేయాలని, భీంపూర్ నూతన మండలానికి తహసీల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని, రాయికల్ మున్సిపాలిటీకి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన ఇళ్లు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో 4,500 ఇళ్లు నిర్మించబడ్డాయని, అయితే ప్రస్తుతం సుమారు 50 శాతం ఇళ్లలో మాత్రమే ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు.కాలనీలో మిగిలిన ఇళ్లలో కూడా ప్రజలు నివసించేలా రవాణా, సెల్‌ఫోన్ టవర్లు తదితర అవసరమైన మౌలిక వసతులను త్వరితగతిన కల్పించాలని కోరారు. 4,500 ఇళ్లతో నూకలపల్లి ఒక చిన్న టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని, అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. బ్లాక్‌ల వారీగా ఇళ్లకు నంబర్లు కేటాయించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

జగిత్యాల జిల్లాలో మొత్తం 10,365 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 2,208 ఇళ్లు నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు 8,079 మంది లబ్ధిదారులకు రూ.227 కోట్ల 32 లక్షలు విడుదల చేసినట్లు వెల్లడించారు.పట్టణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4,710 ఇళ్లు పూర్తయ్యాయని, 4,386 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, మరో 324 మంది లబ్ధిదారుల ఎంపిక చేయాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,562 గుడిసెలను గుర్తించగా, 1,319 గుడిసెలను పరిశీలించి ధ్రువీకరించినట్లు కలెక్టర్ వివరించారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. వెలమ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడ నరసింగరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను స్వాగతించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇద్దరు చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారంకార్యక్రమం ముగింపులో చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేశారు. అనంతరం 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు రాజ గౌడ్, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, నరసింహారావు, జీవాకర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగజ్యోతి, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్, కోరుట్ల మున్సిపల్ చైర్మన్, రాయికల్ మున్సిపల్ చైర్మన్, ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీ కుంకుమ పూజలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: శ్రావణ మాసం వరలక్ష్మీ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ కుంకుమ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొలిచాల సతీశ్ శర్మ ఆధ్వర్యంలో, దేవాలయ కమిటీ అధ్యక్షులు, సభ్యుల సౌజన్యంతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అర్చన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. 58 మంది మహిళలతో సామూహిక వరలక్ష్మి కుంకుమ పూజా కార్యక్రమాలు భక్తిప్రపత్తులతో జరిగాయి. ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం, భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ మహిళలు, వివిధ భజన బృందాలు, కోలాట సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకుల సమన్వయంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.



పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంచేందుకు క్రీడలు దోహదం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

గోదావరిఖని ఆర్‌సీఓ క్లబ్‌లో కాళేశ్వరం జోన్ పోలీస్ క్రీడా పోటీలు ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ విధుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం, జట్టు స్ఫూర్తి ఎంతో ముఖ్యమని రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిశోర్ ఝా అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఆర్‌సీఓ క్లబ్‌లో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 క్లస్టర్ సీ కాళేశ్వరం జోన్ పోలీస్ క్రీడా పోటీలను సీపీ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ టీమ్‌వర్క్, పరస్పర సహకారం, నిరంతర సాధనతో పాటు తమ లోపాలను గుర్తించి సరిదిద్దుకోవడం ద్వారా విజయాలు సాధించవచ్చని అన్నారు. క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమన్వయం, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని పరస్పర విశ్వాసంతో సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం, అవసరమైన మద్దతు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ పోటీల్లో షటిల్ బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో ఓపెన్ కేటగిరీతో పాటు 18-30, 40 ప్లస్, 50 ప్లస్ వయస్సు కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీస్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఇందులో విజయం సాధించిన క్రీడాకారులు వచ్చే నెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో కాళేశ్వరం జోన్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, పెద్దన్న, రమేష్, మల్లేశం, ఆర్ఎస్ఐలు వెంకట్, శివ పాల్గొన్నారు.



రూపా రెడ్డి హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

-టస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రంగు శ్రీనివాస్

- ప్రైవేట్ పాఠశాల యజమానులకు, ప్రభుత్వం రక్షణ కల్పించాలి

-మండల తహసిల్దార్ కు వినతి పత్రం

మానకొండూర్,ప్రభాతవార్త:

మానకొండూరు మండల కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా ఆమె చిత్రపటంతో శుక్రవారం మండల ప్రైవేట్ పాఠశాలల యజమానులు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ చేపట్టి మండల తహసిల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి లో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్లూ రుపారెడ్డి ని హత్య కు పాల్పడిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూపా రెడ్డి హత్యకు బాధ్యులైన వారిని ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు



చేపట్టాలని కోరారు. ప్రవేట్ పాఠశాల యజమానులకు ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. చెడు మార్గంలో వెళ్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయురాలుగా మందలించినందుకు ఆమెపై విద్యార్థులే హత్య చేయడం బాధాకరమన్నారు. ముందుగా రూపా రెడ్డి మృతి పట్ల ఆమె చిత్రపటానికి మండల ట్రస్మా ఆధ్వర్యంలో పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రైవేట్ పాఠశాల యజమానులు ఏ. రవీందర్, దుంపటి శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, విజయన్, హకీమ్, మండల ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెల్దిలో ఇద్దరు మృతి

-అంత్యక్రియలో పాల్గొన్న గ్రామ సర్పంచ్

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు మండలంలోని వెల్ది గ్రామంలో కోరుకంటి మధుసూదన్ రావు (ఎన్ఆర్ఐ, మాజీ క్రికెటర్) గుండెపోటులో హైదరా బాదులో మృతిచెందగా శుక్రవారం స్వగ్రామంలో కుటుంబ సభ్యులు అంతక్రియలు నిర్వహించారు. అలాగే వడ్లూరి శ్రావణ్ కుమార్ అనే యువకుడు తన తల్లి గొంతు కోసి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. గ్రామంలో ఇద్దరు వివిధ కారణాలతో మృతి చెందగా వారి అంతక్రియలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, గ్రామ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు అంతక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కోరుకంటి మధుసూదన్ రావు(ఎన్ ఆర్ ఐ) ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దళిత రెండు కాలనీ ప్రజల కోసం స్మశాన వాటిక వద్ద బోర్ బావులు, ఫ్రీజర్, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, గ్రామానికి ఎంతో సేవలందించారని వారి సేవలను ప్రజలు మరువలేరన్నారు. అంతేకాకుండా మధుసూదన్ రావు యువకుడిగా ఉన్నప్పుడు గ్రామం నుండి క్రికెట్ క్రీడాకారునిగా రంజీ ట్రోఫీలో పాల్గొన్నారని తెలిపారు. గ్రామంలోని యువ క్రీడాకారుల కు ప్రోత్సాహంగా క్రికెట్ కిట్లను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు.

బావిలో పడి కౌలు రైతు దుర్మరణం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం మోతె వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన కౌలు రైతు బావిలో పడి మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం మోతె గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన చిర సత్తయ్య తన కౌలు వ్యవసాయ పొలం వద్ద ఉన్న బావి సమీపంలో పొలానికి నీరు తడిపేందుకు ఉదయం 9 గంటల ప్రాంతంలో వెళ్లాడు.ఎంతసేపటికీ ఆయన ఇంటికి తిరిగి రాకపోవడంతో, అనుమానం వచ్చిన భార్య పోచవ్వ ఉదయం 11 గంటల సమయంలో పొలం వద్దకు వెళ్లి వెతికింది.బావి గడ్డపై సత్తయ్య సెల్‌ఫోన్ మాత్రమే కనిపించడంతో ఆందోళన చెందిన ఆమె వెంటనే బంధువులకు,పోలీసులకు సమాచారం అందించింది.రెస్క్యూ సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది,గజ ఈతగాళ్ల సహాయంతో బావిలో గాలింపు చర్యలు చేపట్టగా,సత్తయ్య మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.ఈ ఘటనపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

మరో నిందితుడు నిర్దోషిగా విడుదల



కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:కరీంనగర్ జిల్లా దేశ్రాజ్‌పల్లి గ్రామంలో 2023 మార్చి మూడవ తారీఖున జరిగిన మామిడిపల్లి అనిత (50) అను మహిళ హత్య కేసులో మొదటి నిందితుడు తడగొండ దామోదర్ (34) కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ జీవిత ఖైదుతో పాటు మూడు వేల రూపాయల జరిమానా శిక్షగా విధించారు. ఈ కేసులో మరో నిందితుడు జాంబోజి శివ కుమార్ (23) ను కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మృతురాలు పగటి సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉంటుందనే విషయాన్ని తెలుసుకున్న తాడగొండ దామోదర్, తనకు మరో నిందితుడు జాంబోజి శివ కుమార్ లు మృతురాలిని 30 వేల రూపాయలు అప్పుగా ఇవ్వాలని కోరాడని, ఆమె డబ్బు ఇవ్వడానికి నిరాకరించడంతో, ఆమెను హత్య చేసి బంగారు ఆభరణాలు దోచుకోవాలని నిందితులు పథకం రూపొందించినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. తదనంతరం ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులను తీసుకుని అక్కడి నుంచి పరారైనట్లు ప్రాసిక్యూషన్ వారు కోర్టుకు వివరించారు. ఈ కేసులో నేరాన్ని నిరూపించేందుకు పోలీసుల తరఫున సమర్థవంతమైన దర్యాప్తు, ఆధారాల సేకరణ చేపట్టారు. కోర్టులో ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ వాదనలు వినిపించారు. దర్యాప్తు, సీసీఆర్బి ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్టు ప్రక్రియలో కోర్టు డ్యూటీ అధికారి శ్రీధర్ (రామడుగు), ఏఎస్ఐ సత్తయ్య, సీఎంఎస్ తదితరులు సమన్వయంతో విధులు నిర్వహించినందుకు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అభినందించారు.

మానకొండూర్‌లో ఉచిత క్యాన్సర్,కంటి పరీక్షల నిర్ధారణ శిబిరం

మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి

వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినిగం చేసుకోవాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో (బాలుర) ఈ నెల 23న (ఆదివారం) ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మానకొండూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళల్లో క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యం సౌజన్యంతో హైదరాబాద్ లోని ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి, ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభిస్తారని తెలిపారు.ఈ శిబిరంలో ఎం.ఎన్.జె. ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, సెర్వికల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్, ఓరల్ (నోటి) క్యాన్సర్‌కు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల మహిళలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,మాజీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఊటూరు సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాయకులు రేమిడి శ్రీనివాసరెడ్డి, కొండ్ర సురేష్, వరహాల చారి, జీడి శ్యాంసుందర్, రేవెల్లి రాజలింగం, ఇర్ఫాన్,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

రాఘవాపూర్‌లో లారీ, బైక్ ఢీకొని రోడ్డు ప్రమాదం

తండ్రి, కుమారుడికి తీవ్ర గాయాలు, జిల్లా ఆస్పత్రికి తరలింపు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



ఇసుక లారీ, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో తండ్రి, కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ సమీ పంలో ఒక ద్విచక్ర వాహనం, ఇసుకతో వెళ్తున్న లారీ బలంగా ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న నల్ల వేణు, అతని కుమారుడు ఇద్దరూ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి తీవ్రంగా గాయపడిన నల్ల వేణు, అతని కుమారుడిని అత్యవసర చికిత్స నిమిత్తం పెద్దపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలో వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు.

రేషన్ బియ్యం లారీ బోల్తా

బస్సును తప్పించబోయి అదుపుతప్పిన లారీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని అనంతారం గ్రామ శివారు వద్ద రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీ శుక్రవారం ఉదయం బోల్తా పడింది. మండలములోని దాచారం రైస్ మిల్ నుంచి పీడీఎస్ బియ్యం కరీంనగర్ జిల్లా నగునూరు గోదాంకు తరలిస్తుండగా ప్రమాదం జరిగింది.ఎదురుగా వస్తున్న బస్సుకు దారి ఇవ్వడముతో లారీ ఒక్క సారి రోడ్డు కిందికి దిగి ప్రమాదానికి గురై నట్లు సమాచారం.ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.రేషన్ బియ్యాన్ని మరో లారీలో లోడు చేసి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

పొక్సో కేసులో నిందుతుడికి నాలుగేళ్ల జైలు శిక్ష

-రూ, 2 వేల జరిమానా

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగ ప్రవర్తించిన (పోక్సో) కేసులో నిందుతుడికి నాలుగేళ్ల జైలు శిక్ష, 2 వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. వివరాల్లోకి వెళితే స్టేషన్ పరిధిలోని ఒక పాఠశాల ప్రాంగణంలో గోడా ధూకి బాలికలతో అగదండి రాజేందర్ వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించగా పాఠశాల ప్రిన్సిపాల్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసి పదిమంది సాక్షులను పెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూన్సీ వాదించగా శాస్త్రీయ ఆధారాలు, సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన అగదండి రాజేందర్ జైలు శిక్ష, జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్ఐ మహేష్, ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జూన్సీ, ఎల్లారెడ్డిపేట్ సి.ఐ , వెంకటేష్ గంభీరావుపేట ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు మానిటర్నింగ్ ఎస్.ఐలు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్ , కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల, లీగల్ సపోర్ట్ పర్సన్ లహరిక లను జిల్లా ఎస్పీ అభినందించారు.

గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుదగోని లక్ష్మి నారాయణ గౌడ్ గుండెపోటుతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు.ఆయన మృతితో గ్రామం లో విషాద ఛాయాలు నెలకొన్నాయి

సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

పూజలో పాల్గొన్న రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం చైర్మన్ డాక్టర్ స్వీతి అనూప్ రావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

సరస్వతి శిశు మందిర్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం చైర్మన్ డాక్టర్ స్వీతి అనూప్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె స్వీతి అనూప్ రావు మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుటుంబ సుఖ సంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ అమ్మవారిని పూజించడం మన సంప్రదాయంలో భాగమని తెలిపారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు



డాక్టర్ వేముల రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు అందే శివప్రసాద్,సహ ఉపాధ్యాయులు జుంబర్తి శంకరయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

కోరుట్ల, ప్రభాతవార్త :







శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత దేవాలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు.ఆలయ అర్చకులు పాలెపు రాముశర్మ, వినయ్‌శర్మల ఆధ్వర్యంలో ఉత్సవవిగ్రహానికి పాల,పంచామృత అభిషేకలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలచే సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు.ఈ సందర్భంగా వచ్చిన వారికి అన్న ప్రసాద సమర్పకులుగా పడిగెల రమణమ్మ కుటుంబ సభ్యులు పడిగెల నరసింహులు,పడిగెల శ్రీనివాస్, పడిగెలపవన్ లు కుటుంబ సమేతంగా పాల్గొని అన్నప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్, దేవాలయం అధ్యక్షులు పడిగేల పవన్,పిఆర్ఓ బట్టు హరికృష్ణ, కార్యదర్శి ఎలిమి బుచ్చన్న, కోశాధికారి చౌదరి సూర్యకాంత్, మహిళా అధ్యక్షురాలు, బూస మాధురి, గౌరవ మహిళ అధ్యక్షులు నీలి అనురాధ, కొత్త శోభారాణి, గౌరవ అధ్యక్షులు నీలి కాశీనాథ్, కోటగిరి ప్రసాద్, మోటూరి రాజేంద్రప్రసాద్, యువజన సంఘం అధ్యక్షులు పలెర్ల రాకేష్ చిద్రాల నారాయణ, ఉప్పుగండ్ల అశోక్, కొత్త గణేష్, భాశెట్టి ప్రకాష్ పిల్లల మహేందర్, భక్తులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభలు విజయవంతం

అధ్యక్ష ,కార్యదర్శులుగా ఏశమేనిగణేష్,ఎండి ముక్రంలు నియామకం

కోరుట్ల,ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్‌లో ఈనెల 19,20 తేదీలలో ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభను జిల్లా ఇన్‌చార్జి టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు, టీఎస్ బిల్డింగ్ అండ్ కన్స్‌ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్,జిల్లా ఇంచార్జ్ టేకుమల్ల సమ్మయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ నూతన కమిటీని 33 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షునిగా సుతారి రాములు, అధ్యక్షునిగాఎశమేని గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెన్న మహేష్, ఉపాధ్యక్షులుగా కొక్కుల శాంత, కే.సరస్వతి, ఏ.పద్మ, ప్రధాన కార్యదర్శిగా ఎండి ముక్రం, సహాయ కార్యదర్శులు గా మాడిశెట్టి కిరణ్, మల్లేశం, ఎండి ఉస్మాన్, కోశాధికారిగా ఏం. సాయి ఈశ్వరి లను ఎన్నికైనట్టు ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ జిల్లా ఏఐటియుసి అధ్యక్షుడుఏశమేనీ గణేష్, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం,కోశాధికారి సాయి ఈశ్వరీలు మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వారి నియామకానికి సహకరించిన, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, టీఎస్ బిల్డింగ్ అండ్ కన్స్‌ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంచార్జ్ టేకుమల్ల సమ్మయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉపాధి భద్రత కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు,ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని సినారె కళామందిరం సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పట్టణంలోని సినారె కళా మందిరం భవనం ఆవరణ, లోపల జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. భవనం సుందరీకరణ, లైటింగ్, సీటింగ్, సౌండ్ సిస్టం, మౌళిక వసతుల కల్పనకు సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ కె ఎస్ బి కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహశీల్దార్ జయంత్, ఎంపిడిఓ, టిపిఓ, అన్సార్ తదితరులున్నారు.



కోరుట్ల వార్త



పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి

మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా పర్యటనకు విచ్చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచన మేరకు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్లు కలిసి పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఇందుకు సానుకూలంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంతగంగాధరు తెలిపారు

గంగమ్మ తల్లికి పవిత్ర నదుల జలాలతో అభిషేకం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గంగమ్మ తల్లి వద్ద కోనేరు నిర్మాణంతో పాటు పవిత్ర గంగాస్నానాల నిర్వహణకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఐదు పవిత్ర నదుల నుంచి సేకరించిన జలాలతో గంగమ్మ తల్లికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి దాసు,మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్ ఉపసర్పంచ్ అర్జున్, వార్డు సభ్యులు మహేష్, మల్లేష్, రంజిత్, ప్రకాష్, రాజేష్, మధు, రాజు, బాబుగౌడ్, చారిబాబు, లావణ్య, రాకేష్, సుజాత, నాయకులు దేశావేణి క్రిష్ణ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భీమన్న ఆలయంలో వైభవంగా వరలక్ష్మి శుక్రవారం పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం భీమేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వరలక్ష్మి శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి ఆలయంలో అర్చకులు వరలక్ష్మి శుక్రవారం పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు మహాలక్ష్మి ఆలయంలోని అమ్మవారిని దర్శించుకొని ఓడి బియ్యం, కుంకుమ పూజలు చేసుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల నేపథ్యంలో బాంబ్ స్క్వాడ్ బృందాలచే తనిఖీలు నిర్వహించారు.

మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా

- మూడు ట్రాక్టర్లు సీజ్, కేసు నమోదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం:పోలీసులు చేపట్టిన పెట్రోలింగ్‌లో భాగంగా అక్రమ ఇసుక రవాణా గుట్టు రట్టైంది. మానకొండూరు మండలం శ్రీనివాస్ నగర్‌కు చెందిన వరికుప్పల రాజశేఖర్ (యజమాని వరికుప్పల తిరుపతి ఆదేశాల మేరకు), అలాగే లింగాపూర్ గ్రామానికి చెందిన గాలిపల్లి గణేష్ (యజమాని పిట్టల కృష్ణ ఆదేశాల మేరకు) మానేరు వాగు నుంచి దొంగతనంగా ఇసుకను ట్రాక్టర్లలో నింపుకుని రవాణా చేస్తుండగా బొమ్మకల్ వద్ద ఖిగుంటూరు పల్లి స్టేజీఖి దగ్గర పోలీసులు పట్టుకున్నారు.చేగుర్తి గ్రామానికి చెందిన బిజిలి శ్రీనివాస్ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌లో మానేరు వాగు నుంచి ఇసుకను కరీంనగర్ వైపు అక్రమంగా రవాణా చేస్తుండగా దుర్శేడ్ గ్రామం పరిధిలోని గోపాల్‌పూర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపించినట్లు పోలీసులు తెలిపారు.మండల పరిధిలో ఎవరైనా చట్టవిరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, సస్పెక్ట్ షీట్లు కూడా



తెరుస్తామని కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం

పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు

ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భూభారతి, ఇందిరమ్మ ఇళ్లపై సమగ్ర సమీకరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని రెవెన్యూ, గృహనిర్మాణం, భూ సర్వే, రిజిస్ట్రేషన్ల శాఖలపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో జగిత్యాల కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించారు. భూభారతి చట్టం ధరణి అక్రమాలపై విచార ..ధరణి స్థానంలో ప్రజలకు అనుకూలంగా, పారదర్శకమైన భూభారతి చట్టాన్ని ఆమోదించి అమల్లోకి తెచ్చామని అన్నారు. .. గత ధరణిలో జరిగిన అక్రమాలపై ఎస్ఐటీ (సిట్) విచారణ తుది దశకు చేరింది. త్వరలోనే వాస్తవాలను ప్రజల ముందు ఉంచి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం , నిధుల విడుద .. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు రెండు విడతల్లో 7 లక్షల ఇళ్లు, హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో 1 లక్ష ఇళ్లు (మొత్తం 8 లక్షల ఇళ్లు) మంజూరు చేశామని అన్నారు. .. ప్రతి ఇంటికి ..5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత మార్చి 31 నాటికి పూర్తయిన ఇళ్లకు సంబంధించి 300 కోట్ల బకాయిలను వచ్చే సోమవారమే విడుదల చేస్తున్నాంమని తెలిపారు. మిగిలిన బకాయిలను నెల రోజుల్లోగా చెల్లిస్తాం.సమగ్ర భూ సర్వే , డిజిటల్ మ్యాపింగ్ .. తొలి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే ప్రారంభమైందని అన్నారు. రాబోయే ఏడాదిన్నర (1.5 ఏళ్ల) వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర భూ సర్వే పూర్తి చేసి, కోఆర్డినేట్స్‌తో కూడిన డిజిటల్ మ్యాపింగ్ ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.అధికారుల నిరక్ష్యంపై చర్యలు .. విధుల్లో నిరక్ష్యం వహించిన అధికారులపై చర్యల్లో భాగంగా ఒక తాసిల్దార్ ను సస్పెండ్ చేయడంతో పాటు మరొక తాసిల్దారుకు ఇంక్రిమెంట్ కోత, పలువురికి చార్జ్ మెమోలు జారీ చేశామని అన్నారు. .. ప్రభుత్వం ప్రజామోదయోగ్యంగా పనిచేస్తుందని, సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులను సహించేది లేదని అన్నారు.

జగిత్యాల ఇందిరమ్మ కాలనీ సమస్యల పరిష్కారం

2008లో జగిత్యాలలో కేటాయించిన 199 ఎకరాల ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతుల కోసం ..32 కోట్లు కేటాయించాం. పాత బకాయిలు 28 కోట్లు క్లియర్ చేశాం. ఆస్పత్రి, పాఠశాలల కోసం మరో ..30 కోట్లకు పైగా నిధులు మంజూరు చేస్తున్నాం. .. అర్హులైన పేదలకు పక్కా ఇళ్లు దక్కాలనే ఉద్దేశంతో, ఇప్పటివరకు అప్లై చేసుకోని బాధితుల కోసం మరో 10 రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణకు గడువు ఇస్తున్నాం. .. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కేటాయిస్తాం.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం , పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రమణారావు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ,వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల స్కూల్ గ్రాంట్ స్కీ విధానాన్ని ఉపసంహరించాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలకు మంజూరయ్యే స్కూల్ గ్రాంట్‌ను పాఠశాల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునే విధంగా పూర్వపు విధానాన్ని కొనసాగించాలని టి జి యు యస్ డిమాండ్ చేసింది.ప్రస్తుతం స్కూల్ గ్రాంట్ వినియోగానికి సంబంధించి అమలు చేస్తున్న స్కీ విధానాన్ని వెంటనే ఉపసంహరించి, గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని కోరారు. ప్రస్తుత విధానం వల్ల పాఠశాలల రోజువారీ అవసరాలు, విద్యార్థుల అవసరాలు, పాఠశాల నిర్వహణకు సంబంధించిన చిన్నచిన్న ఖర్చులు చేయడంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రాథమిక పాఠశాలల అవసరాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, ప్రస్తుత విధానాన్ని ఉపసంహరించి పూర్వపు విధానాన్ని పునరుద్ధరించాలని టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ కోరారు.

నగునూర్ ఎల్లమ్మ గుడి వద్ద పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఏడుగురి అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

డబ్బులు పందెంగా పెట్టి గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం మెరుపు దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఘటన వివరాలు:కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని నగునూర్ గ్రామం, ఎల్లమ్మ గుడి సమీపంలో కొందరు వ్యక్తులు డబ్బులతో ఖిమూడు ముక్కలాటఖి ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని రైడ్ నిర్వహించారు. పోలీసులను చూసి పారిపోవడానికి యత్నించిన నిందితులను పోలీసులు వెంటాడి పట్టుకున్నారు.స్వాధీనం చేసుకున్న సొత్తు:పట్టుబడిన వారిని పంచుల సమక్షంలో విచారించగా నాగునూర్ గ్రామానికి చెందిన మెతుకు సుధాకర్, అమిశెట్టి విద్యాసాగర్, నెల్లి రవీందర్, సాల్వాజీ తిరుమల్, బండారి శ్రీనివాస్, కనకట్ల సత్తయ్య, కన్నమల్ల కోటేశ్వర్‌లుగా గు గుర్తించారు. వారి వద్ద నుంచి ..7,370 నగదు 5 మొబైల్ ఫోన్లు పేకాట ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానానికి తరలించినట్లు సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు. చట్టవిరుద్ధంగా పేకాట, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామ శివారులో శుక్రవారం చింతల నగేష్ తన ట్రాలి ఆటోలో 21 క్వింటాల్ ల అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ముస్తాబాద్ ఎస్సై జ్యోతి తెలిపారు.అక్రమ రేషన్ బియ్యాన్ని తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమ కేసుల్లో ఉన్న రాజకీయ ఖైదీలను స్వేచ్ఛగా వదిలేయాలి

పౌరహక్కుల సంఘం (పిహెచ్ ఆర్ఎస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్

ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దేశంలో అక్రమ కేసులతో నిర్బంధించిన రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని, ఈ డిమాండ్ తో ఆగస్టు 29వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్ కోరారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పౌరహక్కుల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, సిపిఐ పార్టీ, రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో మహాధర్నా గోడపత్రిక, కరపత్రం ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బొంకూరి లక్ష్మణ్, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులు, దేశ వనరుల పరిరక్షణ కోసం పోరాడుతున్న మేధావులు, కళాకారులు, నాయకులపై ఉపా కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. తెలంగాణలో మావోయిస్టులకు సహకరిస్తున్నారనే నెపంతో 50 మందికి పైగా అమాయకులపై కేసులు పెట్టి బెయిల్ రాకుండా చేస్తున్నారని విమర్శించారు. ఈ ధర్నాలో ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ మాదభూషి శ్రీధర్, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉపాధ్యక్షుడు నారా వినోద్, జిల్లా కమిటీ సభ్యుడు బండి శంకర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కాంపల్లి అంజన్న, కె రాజు, సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, పట్టణ అధ్యక్షుడు కల్లేపల్లి నవీన్, సామాజిక ఉద్యమకారులు రామిళ్ళ బాపు, లింగమల్ల శంకర్, కుమ్మరి మోహన్ బాబు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి జువ్వాడి ఘన స్వాగతం

✦ నర్సింగ్‌రావు ఆహ్వానం మేరకు తేనీటి విందుకు మంత్రి హాజరు

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త:







జగిత్యాల జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి జిల్లా సరిహద్దులోని గండి హనుమాన్ వద్ద రాష్ట్ర వెలమ కార్పొరేషన్‌చైర్మన్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ఘన స్వాగతం పలికారు.గండిహనుమాన్ ఆలయం వద్దకు మంత్రి చేరుకోగానే ఆలయ పురోహితులు స్వాగతం పలికారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మంత్రికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం మెట్‌పల్లి లోని జువ్వాడి నర్సింగరావు నివాసంలో మంత్రి తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి ప్రాంతానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని జువ్వాడి నర్సింగరావు మంత్రిని కోరారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జగిత్యాలకు బయలుదేరి వెళ్లారు.

ఓబులాపూర్ లో ఉచిత హెల్త్ క్యాంపు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సింధూశ్రీ హాస్పిటల్, ఖానాపూర్ సహకారంతో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంపులో ఓబులాపూర్ గ్రామంతో పాటు పరిసర తండాల ప్రజలకు వైద్య సేవలను అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఇమ్రాన్ పాషా,ఎం.డి.(సింధూశ్రీ హాస్పిటల్) ఆధ్వర్యంలో ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా ఈసీజీ, 2డీ ఎకో, షుగర్ పరీక్షలు, థైరాయిడ్‌కు సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించి,పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు మందులను కూడా ఉచితంగా అందజేశారు.గ్రామ పంచాయతీ ఆవరణంలోనే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి తమ గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించడం పట్ల ఓబులాపూర్ గ్రామ ప్రజలు, తండాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సాధారణంగా వైద్య పరీక్షల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితుల్లో గ్రామంలోనే ఇలాంటి ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి ,పొన్నం విజయ్ ప్రవళిక ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు మరింతగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ హెల్త్ క్యాంపును నిర్వహించినట్లు చెప్పారు. వైద్యులు, సిబ్బంది అందించిన సేవలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ కేర్ సనిత్,కొప్పుల లక్ష్మణ్,సింధూ శ్రీ హాస్పిటల్ యాజమాన్యం కొప్పుల లక్ష్మీనరసయ్య, వార్డు మెంబర్లు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

16వ వార్డులో గడ్డి మందు పిచికారీ

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని 16వ వార్డులో అపరిశుభ్రతను నివారించేందుకు కౌన్సిలర్ అరిసె వనజ మురళి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు శుక్రవారం తన సొంత ఖర్చులతో పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించేందుకు గడ్డి మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అరిసె వనజ మురళి మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మ్యాడం గోపి, ముఖేష్, అఖిల్, నరేష్, భూమేశ్వర్‌తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయం

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



బోయిన్ పల్లి మండలం లోని కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది.ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించడం తో అది పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరుకుంది.తక్షణమే ప్రజాప్రతినిధులు,అధికారులు గుర్తించి నూతన భవనం నిర్మాణం కు నిధులు మంజూరి చేయాలని పలువురు కోరుతున్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేత

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం వేంపల్లి లో గత 15 రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించిన గణవేని మహేష్ కుటుంబానికి యువజన కాంగ్రెస్ నాయకుడు పోతు శేఖర్, సంధ్యారాణి(4వ వార్డు సభ్యురాలు) కుమార్తె హద్విత, జన్మదినం సందర్భంగా శుక్రవారం 25కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. పుట్టినరోజున అనవసర ఖర్చులు చెయ్యకుండా నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన పోతు రాజశేఖర్ కుటుంబాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పదవ వార్డ్ మెంబెర్ మిట్టపల్లి జలపతి రెడ్డి,గ్రామస్తులు,గోపీనేని రాజేష్,శ్రీకాంత్ నాయక్,నానం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

యువతే దేశానికి వెన్నుముఖ

గ్రామీణ యువతను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

అమిరిశెట్టి భూమిరెడ్డి ,యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:

బోయిన్‌పల్లి మండలం లోని మల్కాపూర్ లో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ దేశానికి యువతే వెన్నుముక అని యువత అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అని మహనీయుల స్ఫూర్తి తో ఎంచుకున్న లక్ష్యాల దిశగా పని చేయాలని కోరారు.గ్రామీణ నిరుపేద యువతకు ప్రభుత్వాలు మరిన్ని నూతన పథకాలు ప్రవేశపెట్టి ముందుకు వెళ్లేలా ప్రోత్సాహం అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో యువజన సంఘాల నాయకులు రాజు, రమేష్,సురేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గణేష్‌కు సన్మానం

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:



ఇటీవల ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్‌ను టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.మెట్‌పల్లిలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గణేష్‌తో పాటు ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి ఎండి ఉస్మాన్, కౌన్సిల్ మెంబర్ కాతా వినయ్, పెయింటర్స్ యూనియన్ కోశాధికారి మాతంగి శ్రావణ్‌లను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ గణేష్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషకరమని, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు త్వరలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతా నన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు చెట్ల పెళ్లి సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, రేండ్ల రాజన్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

త్రిశక్తి ఆలయంలో ఘనంగా కుంకుమార్చన

మెట్‌పల్లి కల్చరల్,ప్రభాతవార్త:



వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం త్రిశక్తి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించిన అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం, కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, ఆలయ సేవకులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి



మెట్‌పల్లి రూరల్, ప్రభాతవార్త: మండలంలోని వెల్లుల్ల గ్రామంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు సర్పంచ్ గూడూరు తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణి చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంల జిపిఓ నాగరాణి,జూనియర్ అసిస్టెంట్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. ఏంజల ఆల్ఫ్రెడ్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా ఆరోగ్య శాఖ అధికారి జి ఎంజల ఆల్ఫ్రెడ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా వ్యాపించే సీజనల్ వ్యాధుల నివారణపై తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఓఆర్ఎస్ ప్యాకెట్ లను,మలేరియా,డెంగ్యూ సంభంధిత ఆర్డిటి కిట్ల నిల్వలను సరి చూసుకోవాలని,లేనట్లైతే జిల్లా వున్నతాధికారుల దృష్టి కి తీసుకెళ్లి నిల్వలను సమకూర్చుకోవాలని పేర్కొన్నారు.అనంతరం ఇల్లంతకుంట మండల పరిధిలోని జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాల యం లో నమోదు కాని డెంటల్ హాస్పిటల్ ను గుర్తించి, నోటీసు ఇవ్వడంతో



పాటు, జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జీవన జ్యోతి, మహేష్, శ్రీకాంత్, జవహర్, శోభా రాణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల డిపో నూతన కమిటీ పరిచయం

జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న

సిరిసిల్ల అర్బన్,ప్రభాతవార్త:



ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి,హక్కుల పరిరక్షణకు ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం అండగా నిలుస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న స్పష్టం చేశారు.సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో గురువారం ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ పరిచయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన యూనియన్ జెండాను ఆవిష్కరించి, నూతన బాధ్యులను డిపో మేనేజర్‌కు పరిచయం చేశారు.ఈసందర్భంగా ఈదురు వెంకన్న మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే వరకు రాజీలేని పోరాటం చేస్తామని, ప్రతి కార్మికుడికీ పూర్తిస్థాయి ఉద్యోగ భద్రత కల్పించే బాధ్యత తమ యూనియన్‌దేనని భరోసా ఇచ్చారు.రానున్న యూనియన్ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ను ఆదరించి కార్మిక పక్షాన నిలబెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిపో నూతన అధ్యక్షుడిగా సీహెచ్ బాణయ్య, కార్యదర్శిగా జుకంటి సత్యనారాయణరావు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సమస్యల పరిష్కారా నికి సమర్థవంతంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. ఈ సమావేశంలో రీజినల్ సెక్రటరీ కె.కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి కాళిదాసు, రీజినల్ కమిటీసభ్యుడు పి.దేవయ్య,డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునికి సన్మానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



గౌడసంఘం ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రములో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాజు, ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ ను శుక్రవారం శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులను ఉద్దేశించి రాజు మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామ గౌడ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య గౌడ్, సభ్యులు అంతటి రమేష్,ముంజ భాస్కర్, అంతటి శ్రీకాంత్ గౌడ్, కొయ్యడ భాస్కర్ గౌడ్, బండారి రాజు, బండారి దేవయ్య, ముంజ భూపతి, కొయ్యడ లింగయ్య, బండారి సత్తయ్య, వెంకటేశం, అంతటి సత్యం, అంతటి శ్రీనివాస్, పంజాల రాములు,సతీష్,సల్లూరి సాయి పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఘనంగా సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



త్రో బాల్ పోటీలలో రాష్ట్రస్థాయిలో గెలిచిన గంభీరావుపేట మండలం కొత్తపల్లి మహిళా క్రీడాకారులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులను సన్మానించి వారికి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తపల్లి గ్రామ క్రీడాకారులు త్రో బాల్ ఆట లో ప్రతిభ చాటడం ఈ ప్రాంతానికి గర్వకారణం గా నిలిచారన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఓ అన్న గా తన వంతు ప్రోత్సాహం అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్క హన్మాండ్లు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు హమీద్, మాజీ సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, ఎలుక రాజు, గంగి స్వామి, అజం, రాజం, రాజారాం రెడ్డి, గోపాల్ రెడ్డి, గణేష్, దేవ గౌడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్ళపల్లి ఎస్సై గా అశోక్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండల నూతన ఎస్సైగా సిరిసిల్ల అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై అశోక్ కి పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీ య ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడతామన్నారు.మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్సై పేర్కొన్నారు.

ప్రొహిబిషన్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నిక

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులు సయ్యద్ మొహ్సిన్ అహ్మద్ , జనరల్ సెక్రటరీ అశోక్,కోశాధికారి శ్రావణ్ ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం సమస్యల పరిష్కారం,సంఘ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని తెలిపారు.నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

రుద్రంగి ప్రభాత వార్త :

రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంవిద్యార్థులకు వైద్యాధికారులు ప్రభాకర్, అభినయలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ బాలికపాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణారోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య నియమాలు పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంధ్యరాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారి మంకు వనిత, ఎఎన్ఎం దివ్య, వసంత, లత, ఆశా కార్యకర్తలతో పాటుఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వల్లంపట్ల గ్రామం లో సర్పంచ్ నేరెళ్ల విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ రాచకట్ల సురేష్ హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను స్వీకరించారు.ఈ సందర్భంగా కార్డుల వినియోగంపై లబ్ధిదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సంతోష్,జిపివో ఆంజనేయులు,కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్థులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట ఎస్సైగా ఉపేంద్రచారి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల నూతన ఎస్సైగా ఉపేంద్రచారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని తంగళ్లపల్లి మండల ఎస్సైగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇల్లంతకుంటకు వచ్చారు. ఇప్పటివరకు ఇల్లంతకుంట ఎస్సైగా పనిచేసిన సిరిసిల్ల అశోక్ తంగళ్లపల్లికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఉపేంద్రచారి కి పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపడతా మన్నారు. అన్ని గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించి మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్సై పేర్కొన్నారు.

మహా పాదయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :



మండలంలోని పొత్తూరు గ్రామం నుంచి గన్నేరువరం మండలం గుండ్లపల్లి వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన మహా పాదయాత్రలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మాజీ జెడ్పీటీసీ సిద్ధం వేణు,మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు రహదారి విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని డిమాండ్ చేశారు.రహదారి విస్తరణతో ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.హామీల అమలులో ప్రభుత్వం జాప్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

ఆడబిడ్డల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

-లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం
-రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:



ఆడబిడ్డల సంతోషమే ప్రభుత్వ లక్ష్యమనినూకపల్లి 2బీహెచ్‌కే గృహ సముదాయంలో నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం నూకపల్లి 2బీహెచ్‌కే గృహ సముదాయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల, ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సి.సి.ఎల్.ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎం.డి. గౌతమ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌లతో కలిసి మంత్రి పరిశీలించారు.మిషన్ భగీరథ ట్యాంక్ పైకి వెళ్లి అక్కడి నుంచి నూకపల్లి గృహ సముదాయాన్ని పరిశీలించిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి కాలనీలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల పనులు పూర్తినూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో ఇళ్లతో పాటు అవసరమైన మౌలిక వసతుల పనులను కూడా చేపట్టినట్లు మంత్రి తెలిపారు. 160 ఇళ్ల ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు, వాటర్ డ్రెయిన్, సీవరేజ్ లైన్ల నిర్మాణానికి రూ.52.57 లక్షలు మంజూరు చేసి రూ.51.09 లక్షలు వ్యయం చేశారని తెలిపారు. 360 ఇళ్ల ప్రాంతంలో ఇదే తరహా పనులకు రూ.99.25 లక్షలు మంజూరు చేసి రూ.88.48 లక్షలు వ్యయం చేసినట్లు వివరించారు.4,000 ఇళ్ల ఫేజ్2 ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు, ఇన్‌స్పెక్షన్ చాంబర్లు, వాటర్ డ్రెయిన్లు, మెయిన్ డ్రెయిన్, అంతర్గత డ్రెయిన్ల నిర్మాణానికి రూ.11.30 కోట్ల మేర నిధులు మంజూరు కాగా, రూ.10.81 కోట్ల మేర వ్యయం చేసినట్లు తెలిపారు.4,000 ఇళ్ల ప్రాంతంలో విద్యుత్ లైన్లు, ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డుల ఏర్పాటుకు రూ.6.05 కోట్లు మంజూరు చేసి రూ.5.01 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు. 4,000 ఇళ్ల ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల పనులకు రూ.5 కోట్లు మంజూరు చేసి రూ.4 కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు.4,520 ఇళ్లకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పనులు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. కాలనీలో ఇప్పటికే పలు మౌలిక వసతుల పనులు పూర్తయ్యాయని, మిగిలిన అవసరాలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం, బ్రిడ్జి పనులపై అధికారులతో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చర్చ

సారంగాపూర్, ప్రభాత వార్త:

సారంగాపూర్ మండలంలో ని మ్యాడారం తండా గ్రామంలో ని తలుపులగూడెం లో బి ఆరెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్‌రెడ్డి పర్యటించి పలు సమస్యలను పరిశీలించారు. ఇటీవల మృతి చెందిన రైతు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఆయన, వెంటనే మరణ ధ్రువీకరణ పత్రం తీసుకొని మృతుడి భార్యకు వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేయించాలని స్థానిక నాయకులకు సూచించారు.భర్తను కోల్పోయిన మహిళలకు ప్రభుత్వం ఎలాంటి అనవసర ఆంక్షలు లేకుండా పెన్షన్ సౌకర్యం కల్పించాలని జీవన్‌రెడ్డి కోరారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ నిర్మాణానికి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆయన దృష్టికి తీసుకురాగా, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి

అనంతరం తలుపులగూడెంలో దెబ్బతిన్న బ్రిడ్జిని జీవన్‌రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి మరమ్మతుల కోసం రూ.7 లక్షల నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తికాకపోవడంపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని



సూచించారు.పైప్‌లైన్‌పై సిమెంట్ లేయర్ లేకపోవడంతో పైపులు దెబ్బతినే అవకాశం ఉందని, పైప్‌లైన్‌కు రక్షణ కల్పించే విధంగా సిమెంట్ లేయర్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. తలుపులగూడెం ప్రజలకు ఈ మార్గం తప్ప మరో ప్రత్యామ్నాయ మార్గం లేదని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాడారం తండా సర్పంచ్ భూక్య భారతి చిరంజీవి,కోనాపూర్ సర్పంచ్ ఆకుల రమేష్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తెలు రాజు, నాయకులు కొండ్రా రాంచంద్రారెడ్డి, ఆనంద్‌రెడ్డి, ప్రసాద్ గౌడ్, సాగి సత్యంరావు, వోడ్నాల జగన్, మదన్, బేర మహేష్, శతల్లా రమేష్, బాస మల్లన్న, రాయమల్లు, కిషన్, పురుషోత్తం, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

.

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేస్తాం

హైదరాబాద్ తర్వాత జగిత్యాలకే మొదటి ప్రాధాన్యం
జర్నలిస్టులు ఎవరు ఆధార్యపడవద్దు
రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:త్వరలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేస్తామని రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం శుక్రవారం జగిత్యాల కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల ప్రాంత జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేయాలని వినతిపత్రం అందజేశారు. మంత్రితోపాటు జగిత్యాల పెద్దపెల్లి చొప్పదండి ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్ విజయ రమణారావు మేడిపల్లి సత్యం, రాష్ట్ర వెలమ సంఘం చైర్మన్ జువాడి నరసింహారావు లు ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జర్నలిస్టుల స్థలాల విషయంలో గత ప్రభుత్వాలు నిరక్ష్యం చేశాయని ఇప్పటివరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. హైదరాబాదులోని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చిన వెంటనే జిల్లాల వారీగా ఇస్తామని అందులో మొదటగా జగిత్యాల ప్రాంత జర్నలిస్టులకు ఇంటి స్థలలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జగిత్యాల ప్రాంతం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని త్వరగా ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మొదటి దశలోనే జగిత్యాల ప్రాంత జర్నలిస్టులకు స్థలాలు ఇస్తానని హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లాల రాజేందర్ రెడ్డి కందుకూరీ శశిధర్ లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి జగిత్యాల ప్రాంత జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదని త్వరగా ఇవ్వాలని, అలాగే హెల్త్ కార్డులు సక్రమంగా పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లోకల్ కేబుల్ సంబంధించిన అక్రిడేషన్లు అందజేయాలని, జర్నలిస్టు కుటుంబ సభ్యులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించాలని తెలుపగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానాన్ని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మల్లేశం శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రంజిత్ కార్యవర్గ సభ్యులు సాబీర్ జర్నలిస్టులో పాల్గొన్నారు





కలశ్ వందన్ అభియాన్‌ను విజయవంతం చేయాలి



- బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు
-జగిత్యాల జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలి
- బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సమరసత సంకల్ప్ అభియాన్'లో భాగంగా చేపట్టనున్న 'కలశ్ వందన్ అభియాన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో 'కలశ్ వందన్ అభియాన్' పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, కుల, వర్గ భేదాలకు అతీతంగా సమాజంలో ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. రవిదాస్ మహారాజ్ చూపిన సమరసత మార్గాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.నారపాక అశోక్ మాట్లాడుతూ కాశీలోని సంత్ రవిదాస్ మహారాజ్ జన్మస్థల పవిత్ర క్షేత్రం నుంచి సేకరించిన మట్టితో పూజించిన పవిత్ర కలశాలను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించినట్లు తెలిపారు. తెలంగాణకు చేరిన పవిత్ర కలశాన్ని రాష్ట్రంలోని 33 జిల్లాలకు తీసుకెళ్లి, ప్రతి ప్రాంతానికి సంత్ రవిదాస్ మహారాజ్ సందేశాన్ని చేరవేసేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

సీనియర్ సిటిజెన్స్ దినోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సీనియర్ సిటిజెన్స్ దినోత్సవం వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కని పెంచి ప్రయోజకులను చేసినా వృద్ధాప్యంలో వారి సంతానం వారి తల్లిదండ్రులను పట్టించుకోక పోవడం, వేధింపులకు గురి చేయడం పట్ల ఆందోళన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 12 మంది సీనియర్ సిటిజెన్స్ పబ్బా శివానందం, వొజ్జెల బుచ్చి రెడ్డి, కండ్ల గంగాదర్,ఎం. డీ. యాకూబ్, ఎం. డీ. ఇక్బల్, ఉప్పుగళ్ళ మురళి, దుబ్బేశం, సత్యనారాయణ, మిర్యాల రాజన్న, వీరారెడ్డి, కరుణ, విజయలక్ష్మ లను జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్ ల చేతుల మీదుగా అవార్డులు అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాథము, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ యూసుఫ్, సీనియర్ జర్నలిస్ట్ సొదాల కమలాకర్,మద్దెనపెళ్లి స్వామి,జిల్లా, డివిజన్,మండలాల, గ్రామాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

22ఏ భూముల సమస్యకు త్వరలో పరిష్కారం

మంత్రి పొంగులేటికి వెలిచాల విజ్ఞప్తి

కలెక్టర్‌కు తక్షణ చర్యల ఆదేశం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లో 22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న భూముల సమస్యను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. శుక్రవారం జగిత్యాలలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్‌లోని రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల్లో గతంలో రిజిస్ట్రేషన్లు జరిగిన భూములు సైతం 22ఏ జాబితాలో చేరడంతో క్రయవిక్రయాలు నిలిచిపోయాయని రాజేందర్‌రావు తెలిపారు. చిన్న, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది ప్రజలు ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. విద్య, వైద్యం, వివాహాలు, కుటుంబ అవసరాల కోసం భూములు విక్రయించాల్సిన పరిస్థితుల్లో ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రేకుర్తిలో సుమారు 125 సర్వే నంబర్ల పరిధిలో 555 ఎకరాలు, విద్యానగర్‌లో 536 ఎకరాలు, మరో 16 సర్వే నంబర్లలో 115 ఎకరాలు, కొత్తపల్లి ప్రాంతంలోని మరికొన్ని పట్టా భూములు 22ఏ జాబితాలో ఉన్నాయని తెలిపారు. మొత్తంగా సుమారు 230 సర్వే నంబర్ల పరిధిలో వెయ్యి ఎకరాలకు పైగా భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు.

-మంత్రి సానుకూల స్పందన

రాజేందర్‌రావు విజ్ఞప్తిపై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కరీంనగర్ కలెక్టర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. వివాదాలు, కోర్టు కేసులు లేని అర్హత కలిగిన పట్టా భూములను నిబంధనల ప్రకారం పరిశీలించి 22ఏ జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగుతుందని వెలిచాల రాజేందర్‌రావు భరోసా ఇచ్చారు.

22ఏ జాబితా నుంచి పేదల ఇళ్లు, స్థలాలను తొలగించాలి

-సమస్య పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన

-డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



రేకుర్తి, విద్యానగర్‌తో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పేద ప్రజలకు చెందిన ఇళ్లు, స్థలాలను అన్యాయంగా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఆర్ఓ జె.స్వామికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, మేయర్ కొలగాని శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావుతో పాటు నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఏళ్లుగా ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, స్థలాలను 22ఏ జాబితాలో చేర్చడం అన్యాయమన్నారు. నిషేధం కారణంగా అవసరాలకు ఆస్తులను విక్రయించుకోలేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అర్హత కలిగిన భూములను జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

డోమెస్టిక్ వినియోగదారులు ఈకేవైసీ పూర్తి చేయాలి



కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త : డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ఎల్.పి.జి (డిబిటిఎల్), ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన (పిఎంయువై) పథకాల పరిధిలోకి వచ్చే డోమెస్టిక్ ఎల్.పి.జి వినియోగదారుల ఈకేవైసీ వంద శాతం పూర్తి చేయాలని భారత ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయు వు మంత్రిత్వ శాఖ అన్ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసిలకు) ఆదేశాలు జారీ చేసినదని, డోమెస్టిక్ ఎల్.పి.జి గ్యాస్ వినియోగదారులు సంబంధిత గ్యాస్ ఏజెన్సీలో గాని, గ్యాస్ డెలివరి బాయ్స్ వద్ద గాని, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల మొబైల్ అప్లికేషన్ ద్వారా గాని ఉచితముగా ఈకేవైసీ పూర్తి చేయవల సినదిగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి గట్టు నర్సింగ రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు

ఎస్టీపీలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలి

-సీడీఎంఏ శ్రీదేవి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: పట్టణాల్లో మురుగునీటి రహిత వాతావరణం కల్పించేందుకు మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) పూర్తి సామర్థంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సీడీఎంఏ అధికారి శ్రీదేవి ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్టీపీల పనితీరు, నిర్వహణ సమస్యలపై సమీక్షించారు. కరీంనగర్ నుంచి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎస్టీపీ నిర్వహణ, మురుగునీటి శుద్ధి, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, వాటర్ ప్లస్ హోదా, యూజీడీ వ్యవస్థ పనితీరుపై ప్రఫుల్ దేశాయ్ వివరించారు. ఎస్టీపీలోని చిన్నపాటి సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. అమృత్ పథకం నిధులతో పెండింగ్ యూజీడీ పనులను పూర్తి చేయనున్నట్లు చెప్పారు. యూజీడీ పనులు పూర్తయితే ఎస్టీపీ సామర్థం మరింత మెరుగుపడుతుందన్నారు. ఎస్టీపీల సమస్యలను పరిష్కరించి సమర్థవంతంగా నిర్వహించాలని శ్రీదేవి సూచించారు.

గొర్రెల పెంపకం దారులు... అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త :చిగురుమామిడి మండలం ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల గ్రామల సహకార సంఘం మండల అధ్యక్షుల సమావేశం జిల్లా యూనియన్ డైరెక్టర్ ముక్కెర సదానందం యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ మాట్లాడుతూ యాదవ కురుమలైన గొర్రెల కాపరుల కుటుంబాలు అన్ని రంగాల్లో రాణించాలని అ న్నారు. జిల్లా యూనియన్ నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత మండ లాల వారిగా గొర్ల కాపరుల సమస్యలు తెలుసుకోవడానికి పర్యటన చేపట్టి నట్లు వారు తెలిపారు.తన దృష్టికి తీసుకువచ్చిన మండల పరిధిలోని సహ కార సంఘాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సంబధిత మంత్రి వాకిటి శ్రీహరి లతో మాట్లాడి సంఘల అభివృద్ధి కి కృషి చేస్తానని గతంలో గొర్ల కాపరుల కు సంబందించి నట్టల నివారణ మందులు మంత్రి పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి లతో మాట్లాడి ఇప్పించిన విషయాన్ని గుర్తుచేశారు.జిల్లా యూనియన్ వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీని వాస్ కురుమ, డైరెక్టర్ లు అగిత రవిందర్, కాల్వ సురేష్ యాదవ్, చౌట పల్లి రంజిత్ యాదవ్, జిల్లేల్ల పర్షరాములు యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, బండి మల్లయ్య యాదవ్, సందవేణి ప్రసాద్ యాదవ్, కత్తల రమేష్ యాదవ్ అలాగే స్థానిక గొల్ల కురుమ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం యాదవ్ ప్రధాన కార్యదర్శి అన్న సమ్మయ్య యాదవ్ కురుమ, డైరెక్టర్లు కాశవేణఒదెలు ,చౌదరి మనోజ్ కుమార్, కాశవేణి రాజు,పోతర వేణి అనిల్,ముక్కెర మహేశ్వరి, చౌదరి లావణ్యలు, పాల్గొన్నారు. వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు యాదవ, కురుమ కులస్తులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థికి జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అర్హత

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



రాకెట్‌బాల్ క్రీడకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదివిద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని వివిధ క్రీడల పోటీలలో పాల్గొని వారి సామర్థ్యాన్ని పెంపొందిం చుకో వాలని తద్వారా వారికి ఉపాధి అవకాశాలు చాలా వస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అర్హత సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినటువంటి రాకెట్‌బాల్ పోటీలలో పాల్గొనడమే కాకుండా ప్రతిభను చాటాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించినటువంటి ఈ పోటీలలో అసమాన ప్రతిభను చాటి త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని చెప్పారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి పెడతామని , వారికి అన్ని రకాలుగా వనరులు కల్పించి ప్రోత్సాహం అందించడంతో పాటు వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి వివిధ రకాల పోటీలకు సైతం ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రేరేపించడం జరుగుతుందని వారు చెప్పారు ఈ క్రీడ వేగవంతమైన ఇండోర్ క్రీడని, నాలుగు గోడలున్న కోర్టులో ఈ క్రీడను ఆడతారని ఈ క్రీడలో సర్వ్, రిటర్న్ షాట్, ప్లేస్మెంట్, ఫోటో వర్క్, ముఖ్యమైన నైపుణ్యాలని అమెరికాలో ఈ క్రీడకు చాలా ఆదరణ ఉన్నదని ఇతర దేశాలలో కూడా క్రమంగా ప్రాచుర్యం పొందుతుంది అని వారు చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా శివారులో గల ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించినటువంటి అంతర్ జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి నాగ విగ్నేష్, 9వ తరగతి, అసమాన ప్రతిభను కనబరిచి త్వరలో తమిళనాడులో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యా యులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా మంజూరైన హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో చేశారు. రెండు లక్షల రూపా యల ప్రమాద బీమా, న్యాయవాదితో సహా నలుగురు కుటుంబ సభ్యులకు అందనుందన్నారు. ఈ హెల్త్ కార్డుల పంపిణీలోభాగంగా మొదటి కార్డును మాజీ ఎమ్మెల్యే, న్యాయవాది ఆరెపల్లి మోహన్ కు అందజేశారు. అనంతరం 629 మంది న్యాయవాదులకు ఈ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఇప్పటికే న్యాయవాది మృతి చెందితే బార్ అసోసియేషన్ తరుపున 25 వేల రూపాయలు అంత్యక్రియలకు అందిస్తుండగా,బార్ కౌన్సిల్ 10 లక్షల రూపాయలు డెత్ బెనిఫిట్స్ గా అందిస్తుందన్నారు..

కలం పోరుబాట పడితే పాలకుల పీఠాలు కదలడం ఖాయం

- బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ధ్వజం
- 6వ రోజుకు చేరిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కలంయోధులు తిరగబడితే గతంలో ఎందరో పాలకుల సింహాసనాలు కుప్పకూలిన చరిత్ర ఉందని బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గత ప్రభుత్వం అర్హులైన 52 మంది జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పట్టాలను ప్రస్తుత పాలకులు అడ్డుకోవాలని చూడడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బేషరతుగా, తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. దీక్షా శిబిరంలో తూర్పాటి రాజు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు జర్నలిస్టుల పోరాటానికి దన్నుగా నిలుస్తుంటే, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం గూడూరు స్వామిరెడ్డిని పావుగా వాడుకుని జర్నలిస్టులను రోడ్డున పడేసేలా కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తు చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించే జర్నలిస్టులు తలచుకుంటే ముఖ్యమంత్రుల పీఠాలే కదిలిపోయాయని, అలాంటిది స్వామిరెడ్డి వంటి వ్యక్తులు ఓ లెక్కే కాదని ఘాటుగా హెచ్చరించారు. కలం పట్టే చేతులే అవసరమైతే ప్రజా పోరాటాల ఆయుధాలుగా మారుతాయని స్పష్టం చేశారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి సమస్య...హుజురాబాద్ చైతన్యవంతమైన గడ్డ అని, జర్నలిస్టుల ఉద్యమం ప్రస్తుతం శాంతియుతంగా సాగుతున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం తీవ్రరూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ వ్యవహారాన్ని త్వరలోనే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి, వారిని దీక్షా శిబిరానికి తీసుకొచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగేంత వరకు బిజెపి శ్రేణులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ నాయకులు పోతుల సంజీవ్, గంగిశెట్టి రాజు, రావుల వేణు, తిప్పబత్తిని రాజు, గంగిశెట్టి ప్రభాకర్, సంజీవ రెడ్డి, వెంకన్న, గంట సంపత్, కొలిపాక శ్రీనివాస్, ఎర్ర శ్రావణ్, ఇల్లందుల ప్రణీత్, ఓద్నాల విజయ్, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్యతో పాటు పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన చైతన్య గీతాలు ఆలోచింపజేశాయి.

గూడూరులో పత్తి రైతులకు సహజ సాగుపై అవగాహన కార్యక్రమం

"తక్కువ ఖర్చు అధిక దిగుబడి" పై రైతులకు శిక్షణ

కమలాపూర్,ప్రభాతవార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో పత్తి సాగు చేస్తున్న రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సమన్వయకర్త సాయికిరణ్ హాజరై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు.పంటను ఎప్పటికప్పుడు గమనించాలి.పత్తి పంటను రైతులు వారానికి రెండుసార్లు తప్పకుండా క్షేత్రానికి వెళ్లి పరిశీలించాలని సూచించారు. పంటకు మేలు చేసే మిత్ర పురుగులు, నష్టం చేసే శత్రు పురుగులు ఏమున్నాయో ముందుగా గుర్తించాలని అన్నారు. పురుగుల బాధ ఆర్థిక నష్ట పరిమితిని దాటితేనే మందు పిచికారీ చేయాలని, లేకుంటే అనవసరపు ఖర్చు, భూమికి హాని అని తెలిపారు. రసాయనాలకు బదులు సహజ పద్ధతులు పత్తి విత్తిన మొదటి 45 రోజుల వరకు ఏ రకమైన రసాయన మందులు వాడవద్దని స్పష్టంగా చెప్పారు. ఈ సమయంలో కాండానికి బొట్టు పద్ధతి, వేప, వావిలి కషాయాలు, జిగురు అట్టలు వంటి సహజ పద్ధతులను పాటించాలని వివరించారు. మనుషులకు, పర్యావరణానికి హాని చేయని, తక్కువ విషం ఉన్న మందులను మాత్రమే అవసరమైనప్పుడు వాడాలని సూచించారు.సరైన సమయంలో, సరైన మోతాదులో, సరైన పద్ధతిలో, సరైన మందు వాడే 4ఆర్ పద్ధతి గురించి రైతులకు వివరించారు. దీనికి సంబంధించి క్షేత్రంలోనే ప్రత్యక్ష ప్రదర్శన చేసి చూపించారు.కార్యక్రమంలో భాగంగా వావిలి ఆకుల కషాయం తయారు చేసే విధానాన్ని సాయికిరణ్ రైతులకు నేరుగా చేసి చూపించారు. తయారైన కషాయాన్ని రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కషాయం వాడడం వల్ల పురుగుల బాధ తగ్గడంతో పాటు పంట ఖర్చు కూడా తగ్గుతుందని, పంట ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులు పాటిస్తేనే రైతు లాభపడతాడని, అప్పుల బారి నుండి బయటపడతాడని నిర్వాహకులు అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్, గ్రామానికి చెందిన పత్తి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవక్రాంతి సమన్వయకర్తలు రామారావు, సోనీ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉద్యోగ అన్వేషకులుగా కాక... పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- సింగాపూర్ కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శంకర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఇంజనీరింగ్ పూర్తిచేసిన యువత ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా, పది మందికి ఉపాధినిచ్చే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగాపూర్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శంకర్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రపంచఎంటర్ ప్రెన్యూర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగ నిర్మూలన సాధ్యమవుతుందని, స్థానిక ఉత్పత్తుల తయారీతో దేశ జీడీపీ గణనీయంగా పెరుగుతుందని స్పష్టం చేశారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారిణి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ... యువత తమ సరికొత్త ఆలోచనలను స్టార్టప్‌లుగా మలచడం ద్వారా గ్రామీణ ప్రాంతాలు సైతం శరవేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఐసి సమన్వయకర్త డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్న వడ్లకు రూ.500 బోనస్

- సాగు వివరాల నమోదు తప్పనిసరి
- మండల వ్యవసాయ అధికారి చందా భూమిరెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



వానాకాలం 2026 సీజన్‌లో ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్న వరిని సాగు చేస్తున్న రైతులు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ పొందాలంటే తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏవో) చందా భూమిరెడ్డి తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన విధానాన్ని బట్టి నమోదు ప్రక్రియ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఫర్టిలైజర్ డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తే డీలర్లే ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. సొంత వడ్లను విత్తనాలుగా వాడిన రైతులు స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించి ఏఈవో ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. సీడ్ ప్లాంట్లు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల నుంచి విత్తనాలు కొన్నవారు రసీదు జిరాక్స్‌తో ఏఈవోను సంప్రదించాలన్నారు.ఆన్‌లైన్ నమోదుకు సెప్టెంబర్ 10 తుది గడువు అని, నమోదు చేసుకున్న రైతుల జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శిస్తామని తెలిపారు. వివరాలు నమోదు చేసుకున్న రైతులకే బోనస్ వర్తిస్తుందని, అర్హులైన రైతులు సకాలంలో వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

హుజూరాబాద్ వార్త



తుమ్మనపల్లిలో మల్బరీ రైతుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు

హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:



హుజురాబాద్ మండల పరిధిలోని తుమ్మనపల్లిలో ఖిమేరా రేషమ్-మేరా అభియాన్‌ఖి కార్యక్రమంలో భాగంగా మల్బరీ తోటల్లో ఆశించే వేరుకుళ్లు తెగులు నివారణపై రైతులకు శుక్రవారం క్షేత్రస్థాయి సాంకేతిక ప్రదర్శన నిర్వహించారు. పట్టు సాగులో మల్బరీ మొక్కలకు సోకే వేరుకుళ్లు తెగులు వల్ల పంట తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, దానిని శాస్త్రీయ పద్ధతులతో ఎలా అరికట్టవచ్చో నిపుణులు వివరించారు.వేరుకుళ్లు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేల యాజమాన్య పద్ధతులు, జీవ నియంత్రణ మందుల వినియోగంపై రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నోడల్ అధికారి డాక్టర్ గులాబ్ ఖాన్, సైంటిస్టుడి బానోత్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి (సెరికల్చర్ ఆఫీసర్) వెంకన్న పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. రైతులు ఆధునిక సాంకేతిక విధానాలను పాటిస్తే వేరుకుళ్లు సమస్యను సమర్థవంతంగా అరికట్టి, నాణ్యమైన పట్టు దిగుబడులు సాధించవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక పట్టు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలే నరేంద్ర 80వ జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:



హుజురాబాద్ పట్టణంలో శుక్రవారం టైగర్ ఆలే నరేంద్ర 80వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగం సత్యనారాయణ మాట్లాడుతూ... తెలంగాణ సాధన కోసం, పేదవారి అభివృద్ధి కోసం నరేంద్ర చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, చేనేత జిల్లా సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, వేముల యాదగిరి, సబ్బని రాజేందర్, మంచికట్ల కమలాకర్, రామచంద్రము, కెఆర్ బిక్షపతి, వెంకటేశ్వర్లు, దేవేందర్, పోతరాజు సంపత్, శ్రీనివాస్, ప్రభాకర్, పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కనగర్తిలో వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా మహిళలు ఉదయాన్నే ఇళ్లను శుభ్రం చేసి, మామిడి తోరణాలు, పూలతో అలంకరించి వరలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, పసుపు, కుంకుమ, పండ్లు, నైవేద్యాలను సమర్పించారు.వ్రతంలో భాగంగా మహిళలు సామూహికంగా పూజలు నిర్వహించి, వరలక్ష్మి దేవి అష్టోత్తర శతనామావళిని పఠించారు. కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మహిళలకు వాయినాలు అందజేసి, తాంబూలం, పసుపు, కుంకుమ తదితరాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలలు.. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి

ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యను ఖండిస్తూ పోలీస్ కమిషనర్‌కు పాఠశాలల సంఘం వినతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

నల్గొండ జిల్లాలోని నాగార్జున గ్రామర్ పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ పాఠశాలలకు, ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది భద్రతపై ఆందోళన నెలకొందని సంఘం నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా విధులు నిర్వహించేలా పోలీస్ శాఖ తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. పాఠశాలల పరిసరాల్లో భద్రతను పెంచడంతో పాటు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



చేశారు.ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలలకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందారపు యాదగిరిగౌడ్, జిల్లా అధ్యక్షుడు కంది రవీందర్‌రెడ్డి, స్థానిక అధ్యక్షుడు అధర్ సండే సమ్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చందుపట్ల తిరుపతిరెడ్డి, స్థానిక ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా

వైవి రావు, ప్రధాన కార్యదర్శిగా కడారి సునీల్

సుల్తానాబాద్‌లో జరిగిన మహాసభల్లో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ ప్రకటించారు. శుక్రవారం సుల్తానాబాద్ యశోద నరహరి ఫంక్షన్ హాల్లో ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నాలుగవ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 35 మంది కౌన్సిల్, 17 మంది కార్యవర్గం, 9 మంది ఆఫీస్ బేరర్లతో మొత్తం 35 మందితో జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా వైవి రావు, ప్రధాన కార్యదర్శిగా కడారి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పూసల



రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా కే రాజారత్నం, జూపాక రామచందర్, సహాయ కార్యదర్శులుగా నాంసాని శంకర్, శనిగరపు చంద్రశేఖర్, నూనేటి రాధమ్మ, కోశాధికారిగా రెడ్డపాక లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ తనను మరొకసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికకు సహకరించిన నాయకులకు, సభ్యులకు అభినందనలు తెలిపారు

ముసీబ్ ప్రతిభకు స్పోర్ట్స్ క్లబ్ అభినందన

ముసీబ్‌ను అభినందించిన స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్



సుల్తానాబాద్, ప్రభాతవార్త: వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి సిరిసిల్లలోని ప్రతిష్ఠాత్మక వాలీబాల్ అకాడమీలో శిక్షణ పొందేందుకు ఎంపికైన సుల్తానాబాద్‌కు చెందిన యువ క్రీడాకారుడు ముసీబ్‌ను సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా

అభినందించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షుడు, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ముసీబ్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు.ఈ సందర్భంగా ముస్త్యాల రవీందర్ మాట్లాడుతూ.. వాలీబాల్‌లో ముసీబ్ ప్రతిభను గుర్తించి సిరిసిల్లలోని అకాడమీలో శిక్షణకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ముసీబ్ ఇదే స్ఫూర్తితో కష్టపడి సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది యువ క్రీడాకారుల్లో ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ముసీబ్ సాధించిన ఈ అవకాశం సుల్తానాబాద్‌లోని ఇతర యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, వర ప్రదీప్, గాదాసు రవి, కుమార్, సుల్తానాబాద్ ఖోఖో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, మొబీన్, అజ్జు, స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ఎరువుల కోసం ముందస్తు బుకింగ్ తప్పనిసరి

-ఏవో భాస్కర్

ఓదెల,ప్రభాత వార్త:

రైతులు అన్ని రకాల ఎరువులు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్ ఎస్ ఎస్)" కొత్త విధానాన్ని శుక్రవారం, 21.08.2026 నుంచి అమలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విధానంలో భాగంగా రైతులు తమకు అవసరమైన ఎరువులను ఎఫ్ఎస్ఎస్ యాప్ ద్వారా ముందుగా బుక్ చేసుకుని, అనంతరం జిల్లాలోని ఎరువుల దుకాణాల నుంచి పొందాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ఎస్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని రైతులు తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ వినియోగంలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు , మండల వ్యవసాయ అధికారి లేదా సంబంధిత ఎరువుల డీలర్లను సంప్రదించాలని ఏవో భాస్కర్ కోరారు. రైతులందరూ ఈ కొత్త విధానాన్ని సద్వినియోగం చేసుకుని ఎరువుల బుకింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.



ఉద్యోగులు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం (టిఎన్ జిఓస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం జెండా కింద సంఘటితమై ఐక్యంగా పోరాడాలని టిఎన్ జిఓస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) భవనంలో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో టిఎన్ జిఓస్ జెండా, కండువా, ఉద్యోగ గొంతుక మాసపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టే మూడు ప్రధాన ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఆగస్టు 27న నిర్వహించే జిల్లా స్థాయి మహాధర్నా, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం నిరసన, సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమాలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, నాయకులు ఆడెపు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, సౌమ్య, స్వప్న, పురుషోత్తం రెడ్డి, నూకల శంకర్, జగన్, సరిత, నాయిని భాగ్యమ్మ, రాజీ రెడ్డి, సందీప్ రావు, రాజ ప్రసాద్, రామచంద్రం పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

ఆటో డ్రైవర్లకు ఏటా 12,000 రూపాయల సహాయం అందించాలి

తెలంగాణ ఆటో డ్రైవర్లు, ఓనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ

300 ఆటోలతో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ



పెద్దపల్లి, ప్రభాతవార్త:ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆటో డ్రైవర్లకు ఏటా 12,000 రూపాయల ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని తెలంగాణ ఆటో డ్రైవర్లు, ఓనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు 300 ఆటోలతో జెఎసి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి, కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ప్రభావంతో లక్షలాది మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు విషయంలో తీవ్ర నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఆటో డ్రైవర్లను మోసం చేసిందని ఆరోపించారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 24వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగడంతో పాటు, అదే రోజు రాష్ట్రంలోని జాతీయ రహదారులను దిగ్బంధం చేయడం ఖాయమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్ యాదవ్, బిఆర్ఎస్ నాయకుడు వ్యాళ్ళ హరీష్ రెడ్డితో పాటు పలువురు ఆటో డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

కాచాపూర్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఉచిత ఎక్సరే పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త:



టిబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉచిత మొబైల్ ఎక్స్‌రే స్క్రీనింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 237 మందికి ఎక్స్‌రే పరీక్షలు,టీబీ వ్యాధి అనుమానితుల నుంచి 63 మందికి తేమడ పరీక్షలు నిర్వహించారు.టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించి, ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వైద్య సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంట కావేరి,ఉప సర్పంచ్ దాడి మనోహర్ యాదవ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి కొర్ర రేవతి,గ్రామ పాలక వర్గం,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బి. తిరుమల బాధ్యతలు స్వీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా జిల్లా పౌర సంబంధాల అధికారిణి (డీపీఆర్వో)గా బి.తిరుమలను ప్రత్యేక కమిషనర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి శ్రీ హర్ష ని మర్యాద పూర్వకంగా కలసి బి. తిరుమల శుక్రవారం పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశమై శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, మీడియా సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

డబ్బులు ఉంటేనే పదవులు వస్తాయా ?

•పలుకుబడి ఉంటేనే రాజకీయాలు చేయాలా?•ఏమీ లేని వారు జెండాలు మోసుడేనా?

•పలు పార్టీల్లో ఎదురీదుతున్న సామాన్య కార్యకర్తలు

చొప్పదండి,ప్రభాతవార్త: రాజకీయాలంటే పార్టీ జెండాలు మోసి ఎన్నికల నుండి మొదలుకొని పార్టీ అధికారంలోకి వచ్చేవరకు అన్ని కోల్పోయి పార్టీకి అన్ని తామే అయి జేజేలు కొట్టి గొప్పలు కొట్టి బట్టలు చింపుకొని చినిగిన బట్టలతో పార్టీ సిద్ధాంతాలే తమ ఇంటి ప్రయోజనాల కంటే ఎక్కువగా నమ్మి నాయకులను గెలిపించి అధికారంలోకి తీసుకు వస్తే తీరా అధికారంలోకి వచ్చాక అప్పటివరకు అధికార పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారు అకస్మాత్తుగా అధికార పార్టీలో చేరి కుటిల నీతితో ప్రతినిధుల పక్కన చేరి పార్టీ నామినేటెడ్ పదవులే లక్ష్యంగా పావులు కదుపుతూ ముందుకెళ్లి నామినేటెడ్ పదవులను చేజిక్కించుకుండడం నేటి రాజకీయాల్లో ఆనవాయితీగా కొనసాగుతూనే ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ కోసం జెండాలు మోసి, లాఠీ దెబ్బలు తిని, ఇతర పార్టీల వారికి శత్రువులుగా మారి, ఇంటి పనులు మాని, జేబులు చిల్లులు పడేలా తిరిగి, బట్టలు చినిగేలా పోరాడి, పార్టీ ప్రాణంగా కొనసాగుతున్న సామాన్య కార్యకర్తలు తీరా పదవుల వద్దకు వెళ్లేసరికి మీరు పనికిరారు అనే స్థాయిలో పలు పార్టీల వ్యవహారాలు కొనసాగుతుండడంతో నేడు ఆ సామాన్య కార్యకర్తలు కళ్ళలో నీళ్లు తిరుగుతున్న మరొకరికి తెలియనీయకుండా కళ్ళలోనే ఇంకేలా దిగమింగుకొని ఇంటికి పోతే అక్కడ మాత్రం ఇప్పటికైనా మారండి, కుటుంబాన్ని పట్టించుకోండి అంటూ బాధలో ఉన్న కార్యకర్తకు బోధించిన ఆ క్షణమే ఇక మన సొంత పనులు చేసుకుందాం అని అనుకుంటారు తప్ప, మళ్లీ పాపం ఆ కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలే మళ్ళీ గుర్తుకు రావడం ఇకనైనా మాకు అవకాశాలు వస్తాయని పనిచేస్తే మళ్లీ నిరాశే. ఇది నేటి కార్యకర్తలు వారి పార్టీల పరిస్థితి. చొప్పదండి నియోజకవర్గం లో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ తంతు కు పుల్ స్టాప్ పెట్టారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.



తొలి దశలో

తొలుత నియోజకవర్గంలో మార్కెట్ చైర్మన్ నామినేటెడ్ పదవులు అన్ని మండలాల్లో పార్టీలో జెండాలు మోసి న కరడు కట్టిన కార్యకర్తలకు ఇచ్చి శభాష్ అనిపించుకున్నారు. అలాగే సింగిల్ విండో చైర్మన్ పదవిలో సైతం తొలుత ఇప్పటివరకు ప్రకటించిన చైర్మన్లు సైతం కరడు కట్టిన కార్యకర్తలే కావడం వారి నాయకత్వానికి నిదర్శనం. కానీ గతంలో ఏ పార్టీ చూసినా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తూ జంపు జలానీలకు అవకాశం కల్పిస్తూ, అంగ బలం ఆర్థిక బలం ఉన్న వారికే నామినేట్ పదవుల్లో అవకాశాలు దక్కాయన్నది ప్రచారం. నియోజకవర్గంలో మొదటి దశలో ప్రకటించే నామినేటెడ్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల చైర్మన్ల ప్రకటన లో కూడా చొప్పదండి, రామడుగు సహకార సంఘాల చైర్మన్లు పార్టీ కోసం జెండా మోసిన వారికి మేడిపల్లి సత్యం అవకాశం ఇవ్వడం తో అన్ని సహకార సంఘాలు చైర్మన్లు కూడా పార్టీ జెండా మోసిన వారికి అందుతాయన్న ఆశలో కార్యకర్తలు ఉన్నారు.

ద్వితీయార్థం లో

కానీ అంగ బలం, ఆర్థిక బలాన్ని ప్రధాన ఆయుధంగా చేస్తూ ఆర్నకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవిని దక్కించుకునే దిశగా పార్టీ జెండా వ్యక్తి ప్రయత్నిస్తుండడం, ఆ వ్యక్తికి వస్తుంది అని ప్రచారం జరుగుతుండడం సామాన్య కార్యకర్తలను డోలాయమానంలో పడేస్తుంది. ముఖ్యంగా అతనికి అధిష్టానం పచ్చ జెండా ఊపిందన్న ప్రచారానికి బలం చేకూరుస్తూ పెద్ద ఎత్తున ఒక ఫంక్షన్ హాల్లో విందును కూడా నజరానా ఇచ్చినట్లు వినికిడి. దీనికి బలాన్ని నిరూపించే క్రమంలో ఆర్నకొండ సహకార సంఘం పరిధిలోని కార్యకర్తలు మద్దతు ఇవ్వక పోగా చొప్పదండి సహకార సంఘం పరిధిలోని వారే ఇవ్వడం విస్మయానికి గురిచేస్తుంది. ఈ విందో పరిధిలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన నాయకుడు లేకనే విధి లేని పరిస్థితుల్లో జంపు జలానికి అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు బలమైన ప్రచారం నెలకొంది. ఏది ఏమైనాప్పటికీ సామాన్య కార్యకర్తలకు ఆర్నకొండ విందో చైర్మన్ పదవిని మరోసారి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చి మచ్చలేని ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకోవాలని చొప్పదండి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

తెలంగాణలో ప్రజా సమస్యలను బలమైన స్వరంతో వినిపిస్తా

- ప్రజాక్షేత్రంలో జనసేన సిద్ధాంతాలను సమర్థవంతంగా తీసుకెళ్తా
- జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి శివారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలను బలమైన స్వరంతో వినిపించడంతోపాటు,ప్రజాక్షేత్రంలో జనసేనపార్టీ సిద్ధాంతాలను సమర్థవంతంగా తీసుకెళ్తూ పార్టీని బలోపేతం దిశగా ముందుకు తీసుకెళ్తానని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్ల శివారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధుల ను ప్రకటించారు. చొప్పదండి కి చెందిన చల్లా శివారెడ్డి ని రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రకటించారు. ఈ సందర్భంగా చొప్పదండిలో విలేకరులతో శివారెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కులాలను కలిపే ఆలోచన విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయాలు, భాషలను గౌరవించే సాంప్రదాయం,సంస్కృతులను కాపాడే సమాజం, ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, అవినీతి లేని రాజీ పోరాటం, పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ ప్రజలను నిత్య చైతన్యవంతం చేస్తూ ముందుకు వెళ్తా అన్నారు. జనసేన పార్టీ ఆశయాలను, ప్రజాపక్ష విధానాలు,పార్టీ రాష్ట్రస్థాయి నిర్ణయాలు ప్రజలకు, మీడియాకు చేరవేసేందుకు నిరంతరం కృషి చేస్తూ, క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా తన వంతు కృషి చేస్తానని శివారెడ్డి పేర్కొన్నారు. రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, వ్యాపారులతో సహా అన్ని వర్గాల ప్రజల సమస్యలను అధ్యయనం చేసి, ప్రజా వేదికలపై బలంగా వినిపించే దిశగా ముందుకెళ్తామని శివారెడ్డి తెలిపారు. తన నియామకానికి సహకరించిన పవన్ కళ్యాణ్ కు శివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

మల్యాల లో ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగల హల్ చల్!

మల్యాల, ప్రభాతవార్త;



పల్లెల్లో కరెంటు మోటార్ల కాపర్ వైర్ దొంగలించే ముఠా మల్యాల మండల కేంద్రంలో అడుగు పెట్టింది, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు, మల్యాల నుండి పెగడపల్లి వెళ్లే దారిలోని స్మశాన వాటిక సమీపంలో వ్యవసాయ బావులకై ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ చోరీకి పాల్పడ్డారు, గురువారం రాత్రి దొంగలు అత్యంత చకాచక్యం తో దిమ్మ పై ఏర్పాటు చేసిన 25 కెవి సామర్థం గల ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైర్,11 కెవి లైన్ లను కట్టర్లతో తొలగించి, ట్రాన్స్ ఫార్మర్ బద్దలు కొట్టి అందులోని విలువైన రాగి తీగను ఎత్తుకెళ్లారు, రాత్రి వేళ సింగిల్ ఫేస్ మాత్రమే విద్యుత్ సరఫరా ఉండే సమయాన్ని చూసి ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది, గతంలో మండలంలోని మద్దుట్ల, రాంపూర్, గొర్రెగుండం



ఓబులాపూర్, నూకపల్లి రామన్నపేట గ్రామాల్లో విద్యుత్ నియంత్రికల లో కాపర్ వైర్ చోరీతో పాటు వరద కాలువ ఏర్పాటు చేసుకున్న మోటార్ల వైర్లను కూడా దొంగలు ఎత్తుకెళ్లగా అనేకమందిరైతులు తీవ్రంగా నష్టపోయారు, పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ దొంగల ముఠా దొరకలేదు, తాజాగా, కాపర్ చోరీ ముఠా పల్లెల నుండి ఇప్పుడు ఏకంగా మండల కేంద్రంలోనే దొంగతనానికి పాల్పడడం తో మల్యాల కు చెందిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు, ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగిలించిన సంఘటనపై విద్యుత్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు, తరచూ మండలంలో వ్యవసాయ మోటార్లు ట్రాన్స్ఫార్మర్ల తీగల చోరీ కి పాల్పడుతున్న ముఠాను నిరక్ష్యం చేయకుండా పోలీసులు పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు,



సామూహిక వరలక్ష్మి వ్రతాలు

రామడుగు, ప్రభాతవార్త:



మండలం లోని గోపాల్ రావ్‌పేట లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శుక్రవారం మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి డింగరి సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు దోనపాటి సీతారామరెడ్డి, అధ్యక్షులు నార్ల రమేష్, ముదిగంటి రాజిరెడ్డి, కొలిపాక కమలాకర్, కోట్ల మల్లేశం, బత్తిని మల్లేశం, తాటిపాముల గంగారం, ఢిల్లీ సత్యం, కొడిత్యాల రామచంద్రం, భువనగిరి తిరుపతి, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

ఫ్రాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:




ప్రతి ఇంటిలో చెట్లను నాటాల్సిన బాధ్యత ఇంటిల్లిపాటి తీసుకోవాలని అప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించిన వాళ్ళం అవుతామని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఏడవ వార్డులో వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా మొక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, అనుమాండ్ల సత్యం, కడారి శంకర్ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో పట్టపగలే చోరీ

మల్యాల,ప్రభాతవార్త:

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ సమీపంలో శుక్రవారం తాళం వేసిన ఇంట్లో పట్టపగలే దొంగతనం జరిగింది, కుటుంబ సభ్యులు తో కలిసి గీతిక అనే మహిళ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో బీరువాలు తెరిచి దుండగులు సుమారు మూడు తులాల బంగారం, వెండి ఆభరణాలు తోపాటు నగదు లక్ష రూపాయల మేరకు ఎత్తు కెళ్లారు, దొంగతనం జరిగిన సమాచారాన్ని పోలీసులకు తెలపగానే సంఘటన స్థలానికి బ్లూ కోల్ట్స్ పోలీసులు వచ్చి పరిశీలించారు,



పాలనపై పర్యవేక్షణేదీ..?

గాడితప్పిన జీపీవోల విధులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వైనం

- ఆరోపణలు వస్తున్న పట్టించుకోని అధికారులు
- నిజామాబాద్ జీపీవోను వద్దంటున్న గ్రామస్తులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ప్రజాప్రభుత్వ పాలన గాడితప్పుతుంది. గ్రామాల్లో గ్రామపంచాయతీ పరిపాలన అధికారుల విధులు వివాదస్పదమవుతున్నాయి. వీరిపై పర్యవేక్షించాల్సిన అధికారులు నిరక్ష్యం వహించడంతో ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాల్సిన జీపీవోలు పనితీరుపై రోజురోజుకీ వ్యతిరేఖత పెరిగిపోతుంది. అంతేకాకుండా సర్టిఫికెట్ల జారీ విషయంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. దీంతో కొన్ని గ్రామాలలో ఈ జీపీవోలు మాకొద్దంటూ గ్రామస్తుల్లో అగ్రహ ఆవేశాలు వ్యక్తమవుతున్నాయి. కోనరావుపేట మండలంలో గ్రామపంచాయతీ అధికారుల పనితీరు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 28 గ్రామపంచాయతీలు ఉండగా రెండు, మూడు గ్రామాలకో జీపీవో 8మంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు ఆయా గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా రెవెన్యూ సమస్యలు పరిష్కారించడంతో పాటు విద్యార్థులకు, నిరుద్యోగులకు కావాల్సిన వివిధ రకాల సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలలో ముఖ్యపాత్ర పోషిస్తుంటారు. కాగా ఈ విధులను కొందరు సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ మరికొందరు ప్రజల పట్ల అనుసరిస్తున్న విధానాలతో ప్రజల్లో వ్యతిరేఖత కలిగిస్తుంది. రెవెన్యూ శాఖ పరంగా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు నేరుగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన జీపీవోలు విధులు పట్ల అలసత్వం ప్రదర్శిస్తూ అది కాస్త చేరడంలో ఆలస్యం అవుతుంది. ఇక నిజామాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జీపీ పాలనాధికారి విధుల్లో చేరిన కొద్ది రోజులకే తన వ్యవహార శైలి, ప్రజలకు అందించే సేవలు సచ్చకపోవడంతో గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసి ఆ గ్రామం నుండి బదిలీ చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ తహసీల్దార్ జీపీవోను స్థానచలనం చేయకుండా యథావిధిగా అక్కడే విధులు నిర్వహించేలా చూడడంతో ఆ అదికారి కాస్త ప్రజల పట్ల మరింత దురుసుగా వ్యవహరిస్తున్నారు. రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు మస్తాన్‌కు చెందిన కుల ధృవీకరణ



పత్రాలు జారీ చేయాలని దరఖాస్తు చేసుకోగా దురుసుగా ప్రవర్తించాని ఆరోపణలు చేశారు. అదే విధంగా మరో వార్డు సభ్యుడు భర్త ఈర్ల పర్శరాములు కుల ధృవీకరణ పత్రం కావాలని వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో పాటు సంతకాలు చేయనని తిరిగిపంపించాడు. ఇలా ప్రజాప్రతినిధుల సమస్యలు పరిష్కారించడంలో జీపీవో దురుసుగా ప్రవర్తించగా సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. గతంలో కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని అంతర్గత బదిలీలు చేసిన తహసీల్దార్ నిజామాబాద్ జీపీవో గ్రామస్తులు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్న మరోమారు మోఖింగా దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా రెండోసారి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయినప్పటికీ జీపీవోపై చర్యలు చేపట్టడంలో అధికారులు మీనమేషాలు లెక్కించడమై ప్రజల్లో పలు అనుమానాలు రెకిత్తిస్తున్నాయి.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను నిర్మూలించినప్పటికీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం జీపీవోల పేరిట గ్రామస్తులకు సేవలందించేందుకు తీసుకువచ్చిన విషయం తెలిసేందే. అయినప్పటికీ వారి విధుల నిర్వహణ పట్ల నిబద్ధత లేకుండా వ్యవహరించడంపై ప్రజల్లో మరింత వ్యతిరేఖత నెలకొంది. ఇప్పటికైన గాడితప్పుతున్న జీపీవోల పాలనపై ఉన్నతాధికారులతో పాటు మండల అధికారులు పర్యవేక్షణ చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

వేములవాడ రూరల్ ఎస్సైగా సీ.హెచ్. ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

వేములవాడరూరల్, ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టర్ గా సీ.హెచ్. ప్రశాంత్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన, ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా వేములవాడ రూరల్ ఎస్సైగా నియామకమయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే తన మొదటి ప్రాధాన్యత అని ఎస్సై ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై, రౌడీషీటర్లు, ట్రబుల్ మేకర్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని హెచ్చరించారు.ముఖ్యంగా యువతను నాశనం చేస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, సరఫరాపై ప్రత్యేక టీమ్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం జరిగేలా సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటివారైనా సహించేది లేదని, ప్రజలందరూ చట్ట పరిధికి లోబడి నడుచుకుంటూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

రాజీవ్ యువ వికాసం నిధులు మంజూరు చేయాలి

బీసీ యువతను ఆదుకోవాలి

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండల కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం నిధులు రాష్ట్రప్రభుత్వం త్వరత గతిన విడుదల చేసి నిరుద్యోగ బిసి యువతకు న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నిరుద్యోగ యువత ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బీసీ యువతకు బీసీ కార్పొరేషన్ రుణాలు కూడా మంజూరు చేసి వ్యాపార వాణిజ్య రంగాల లో ముందుకు వెళ్లేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణేష్, సురేష్ ,వంశీ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి గుట్టపై సుందరీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం, ఇతర పనులపై అధికారులకు సూచనలు

వేములవాడ టౌన్,ప్రభాతవార్త :



వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిగుట్టపై వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(వీ టీ ఏ డీ ఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు.వీటీఏడీఏ ఆధ్వర్యంలో నాంపల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఇక్కడికి తరలించారు. విమానం ఏర్పాటు చేసే, ఇతర సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. విమానం ఏర్పాటు, సుందరీకరణ పనులను గడువులోగా పూర్తి చేసి.. భక్తులు, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం నాంపల్లి గుట్టపై ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ కుమార్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.



వేములవాడ వార్త



దుండ్రపల్లి లో ఉచిత కంటిశిబిరం

ఉచిత కంటి శిబిరానికి పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



బోయిన్ పల్లి మండలం లోని దుండ్రపల్లి గ్రామంలో ఉచిత కంటి శిబిరంను గ్రామసర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సర్పంచ్ జంగం అంజయ్య మాట్లాడుతూ 62 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారని దానిలో 22 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నది అని గుర్తించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సదస్సుకు సనుగుల గ్రామం ఎంపిక

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లావణ్య

చందుర్తి ,ప్రభాతవార్త:



పంచాయతీరాజ్. గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ రాజేంద్రనగర్ లో నిర్వహించిన కార్యక్రమానికి చందుర్తి మండలం సనుగుల గ్రామం ఎంపికైంది.ఎల్‌నీనో సన్నద్ధత. కార్యాచరణ ప్రణాళిక విబీజీ రామ్ జీ (సమీకృత పంట కుంట) గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (షాప్) వెబ్సైట్ ఆవిష్కరణకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండలం,సనుగుల గ్రామం ఎంపికైంది. ఈ కార్యక్రమంలో గ్రామం సర్పంచ్ బోడిగే లావణ్య అనిల్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. పశుసంవర్ధక.పాడి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించినట్లు సర్పంచ్ లావణ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్. కంప్యూటర్ ఆపరేటర్ సాగర్ పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని వివాహ వేడుకకు శుక్రవారం నాయకులతో కలిసి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన తోకల శంకర్‌లతల కుమారుడు శరత్ వివాహ వేడుకరుద్రంగిలోని శుభం గార్డెన్ లో జరుగగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, మాడిశెట్టి కృపాల్, దయ్యాల కమలాకర్, ఉప్పులూటి గణేష్, కంటెరెడ్డి, దుబ్బ రవి, బోయిని చంద్రయ్య, గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్, గంగాధర్, ఎనుగు రాజు, పెద్దులు, నరేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కీర్తించుకోవడానికే మంత్రుల సభ

పదిశాతం రోడ్డు పూర్తి చేయకుండా అభివృద్ధి అనడం సిగ్గు చేటు
మూడేళ్లలో కూల్చివేతలు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు
మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:



ఈ ప్రాంత ప్రజల ముందు తనను కీర్తించుకోవాలనే ఉద్దేశ్యంతోనే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ మంథని కి మంత్రులను తీసుకువచ్చి కోట్ల రూపాయాలను వృదా చేశాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న క్రమంలో ఎనిమిదిసార్లు ఒకే కుటుంబానికి ఓట్లు వేసి గెలిపించారని అదేవిదంగా ఒకే వ్యక్తికి ఐదుసార్లు అవకాశం కల్పించినఈ ప్రాంత ప్రజలకు అన్యాయం, అపకీర్తి తీసుక వచ్చాడని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు దగ్గరికి వస్తున్నా ఇంకా అబద్దాలపైనే జీవిస్తున్నాడని, ఇది ప్రజాస్వామ్యానికే అవమానమన్నారు. మంథని నియోజకవర్గ ప్రజల కోసం ఒక్కశాతం ఆలోచన చేయకుండా కేవలం తనను కీర్తించుకోవడానికే మంత్రులను తీసుకువచ్చి అభివృద్ధి పనుల పేరిట శిలాఫలకాలు వేశారని ఆయన విమర్శించారు. మంథనికి న్యాక్ సెంటర్‌కు ఫౌండేషన్ వేస్తున్నం, జీఓ తీసుకువచ్చినం అని చెప్పితే 20ఏండ్ల క్రితమే జీవన్‌రెడ్డి తీసుకువచ్చాడని, ఇక్కడికి ఆలస్యంగా తీసుకువచ్చావన్నారు. అంతేకాకుండా అభివృద్ధి పనులకు డీఎంఎఫ్‌టీ నిధులను మూపిస్తున్నాడని, మంత్రి స్వగ్రామమైన దన్వాడ పక్కనే ఉన్న దేవరాంపల్లి వద్ద రోడ్డు పూర్తి కాక దుమ్ము దూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అనారోగ్యానికి గురవుతున్నామని, రోడ్డు బాగు చేయాలని ప్రజలు కోరినా పట్టించుకోకుండా మళ్లీ డీఎంఎఫ్‌టీ నిధులతో మంథనిలో అభివృద్ధి పనులు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తాము పెద్దపల్లి కాటారం వరకు రోడ్డు నిర్మాణం కోసం డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరీ చేశామని, 90శాతం రోడ్డు పనులు పూర్తి కాగా కేవలం 10శాతం మిగిలిపోతే కనీసం ఆ మిగిలిన రోడ్డు పనులు పూర్తి చేయించలేదన్నారు. ముఖ్యమంత్రికి ఏం చెప్పాలన్నా దుద్దిళ్ల శ్రీధర్ ద్వారానే చెప్తామని, ముఖ్యమంత్రికి దుద్దిళ్ల శ్రీధర్ అనుసంధాన కర్త అంటూ తుమ్మల నాగేశ్వర్‌రావు గొప్పగా చెప్తున్నాడని, అంతలా కీర్తించబడే మంత్రి శ్రీధర్‌బాబు ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉండగా అలాంటి ఆలోచనలు చేయకుండా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కూల్చివేతలు మొదలు పెడితే ఇక్కడ శ్రీధర్ బాబు మొదలు పెట్టాడని అన్నారు. 2024లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రితో కలిసి అనేక అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేశారని ఇప్పటికీ అందులో ఏ ఒక్కటి మొదలు కాలేదని, పనులు ఎందుకు మొదలు పెట్టలేదో జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. యువత ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు యువతలో చైతన్యం తీసుకురావాలని, మనం చైతన్యం కాకపోతే ఇంకా ఇలాగే మోసం చేస్తూనే పోతాడని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:



అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు జంగిలి స్వప్న రాజేంధర్ కుటుంబ సభ్యులతో కలిసి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశార.ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని, సొంత ఇంట్లో సగర్వంగా జీవించాలన్నదే ఇందిరమ్మ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రొడ్డ బాపు , ఒరై సదయ్య తో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం సూరయ్యపల్లె,మీదుగా కాకర్లపల్లి, రామకృష్ణాపూర్, సీతంపల్లి వరకు రూ. 29.94కోట్లతో రోడ్డుకు నిధులు మంజూరు చేసి పనులకు శంకు స్థాపన చేసి సూరయ్యపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులకు సూరయ్యపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆరెల్లి సూచిత వరుణ్ గౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే మూడు రోడ్లు మంజూరు చేయాలని,రైతులకు రవాణా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరడం జరిగిందన ్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్లకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని ఆయన పేర్కొన్నారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా సూరయ్యపల్లి గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

భక్తులతో పోటెత్తిన మహాలక్ష్మి దేవాలయం

మంథని ప్రభాతవార్త:



శ్రావణ మాసం వచ్చే రెండో శుక్రవారం వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం భక్తులతో కళకళలాడింది. ఉదయం 4 గంటల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఉదయం నాలుగు గంటలకు అమ్మవారికి అభిషేకం, 6 గంటలకు అర్చన అనంతరం అమ్మవారిని అలంకరించారు. భక్తుల సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలో శ్రీ వరలక్ష్మీ వ్రతం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని వ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

రామగిరి మండల కళాకారుల కార్యవర్గం నియామకం

రామగిరి ప్రభాతవార్త:

పెద్దపెల్లి జిల్లాలోని నందన గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా, మరియు అన్ని మండలాల అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శుల మరియు కోశాధికారుల ఎంపిక ప్రక్రియ శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా రామగిరి మండలం కళాకారుల అధ్యక్షులుగా రత్నాపూర్ గ్రామానికి చెందిన వేగోలపు కృష్ణ స్వామి గౌడ్,ప్రధాన కార్యదర్శిగా లద్నాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి కిషోర్ గౌడ్,కోశాధికారిగా పన్నూరు గ్రామానికి చెందిన ఉడుత ముకుందం యాదవ్ ఎన్నికైనట్టు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్ తెలిపారు.



మంథని వార్త



అనారోగ్య బాధితునికి రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత

ముత్తారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన రామగాళ్ల పెద్ద రాజయ్య అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సిఎం ఆర్ ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో రూ.2.50లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పెద్ద రాజయ్య కుటుంబ సభ్యునికి ఈ ఎల్ ఓ సిని మంత్రి నిమ్స్ ఆసుపత్రి సహాయకుడు అందజేశారు. ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రికి ఈ సందర్భంగా పెద్ద రాజయ్య, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వయోవృద్ధుల సంరక్షణ భాద్యత వారసులదే



ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది

మంథని ప్రభాతవార్త: వయో వృద్ధుల సంరక్షణ బాధ్యత మొద్దని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ అపర్ణ మల్లాది అన్నారు. శుక్రవారంప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ సందర్భంగా మంథని కోర్టు ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమ బాధ్యత వారి వారసులదేనని, వృద్ధుల సంక్షేమ చట్టం క్రింద రెవెన్యూ డివిజన్ అధికారి కేసుల విచారణ జరిపి ఉత్తర్వులను జారీ చేస్తారని ,ఉల్లంఘన జరిగిన పక్షంలో కోర్టులు గరిష్ఠంగా మూడునెలల జైలు శిక్ష, రూ.5వేల వరకు జరిమాన విధించవచ్చని పేర్కొన్నారు,సీనియర్ న్యాయవాదులు కె రఘోతం రెడ్డి, సువర్ణ చంద్రశేఖర్ చట్టం పట్ల అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ,సింగరేణి కార్మికుల పెన్షనర్ అసోషియేషన్ సభ్యులు,న్యాయ వాదులు కటకం శ్రీనివాస్,సదన్ కుమార్,శశిభూషణ్ కాచె పాల్గొన్నారు.

జీవ ఎరువులతో నేల నాణ్యత పెరుగుతుంది

ఏవో డాక్టర్ నవ్య

మంథని రూరల్ ప్రభాతవార్త: జీవ ఎరువుల వినియోగంతో నేను నాణ్యత పెరగడంతో పాటు పంటల దిగుబడి అధికంగా ఉంటుందని మంథని వ్యవసాయ శాఖ ఏవో డాక్టర్ నవ్య అన్నారు. శుక్రవారంమంథని మండలం సూరయ్య పల్లి రైతు వేదికలో రైతులకు జీవ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితమైన పద్ధతులను పాటించాల్సిన అవసరాన్ని రైతులకు వివరించారు. ట్రైకోడెర్మా, వేపనూనె, అజోల్లా వంటి జీవ ఆధారిత ఉత్పత్తుల ఉపయోగాలు, ప్రయోజనాలను వివరించారు. పి ఎస్ బి ద్వారా నేలలో అందుబాటులో లేని భాస్వరం మొక్కలకు అందుబాటులోకి వస్తుందని, ట్రైకోడెర్మా ద్వారా నేలలోని కొన్ని శిలీంధ్ర సంబంధిత తెగుళ్లను నియంత్రించడంలో సహాయపడుతుందని తెలిపారు. వేపనూనెను సహజ పురుగుల నియంత్రణలో ఉపయోగించవచ్చని, అజోల్లా ద్వారా నేల సారాన్ని పెంపొందించడంతో పాటు పంటలకు పోషకాలు అందించడంలో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో లక్కేపూర్ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



కలశ్ వందన్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

ధర్మపురి,ప్రభాతవార్త:

సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రాం సుధాకర్ రావు కోరారు.బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద అభియాన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ కాశీలోని సంత్ రవిదాస్ మహారాజ్ జన్మస్థలం నుంచి సేకరించిన మట్టితో పూజించిన పవిత్ర కలశాలను తెలంగాణలోని 33 జిల్లాలకు తీసుకెళ్లి, ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు వివరించారు.ఈ నెల 23న ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 33 జిల్లాలకు కలశాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జగిత్యాల జిల్లా నుంచి



బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు గాజు భాస్కర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

వైభవంగా వరలక్ష్మి వ్రతం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా మండలవ్యాప్తంగా పలు దేవాలయాలతో పాటు మహిళలు తమ గృహాల్లో వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు, ఇళ్లలో లక్ష్మీదేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, వ్రత కార్యక్రమాలు నిర్వహించారు.మండలంలోని చిల్వాకోడూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం మహిళలకు వాయనం అందజేశారు.అదేవిధంగా గృహాల్లోనూ మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం మహిళలు ఒకరికొకరు గాజులు, పసుపు, కుంకుమ తదితర ముత్తైదువ సామగ్రిని అందజేసుకుంటూ వాయనం ఇచ్చిపుచ్చుకున్నారు.వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం వల్ల మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండటంతో పాటు అష్టైశ్వర్యాలు, సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. పాడిపంటలు సమృద్ధిగా పండి, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటూ మహిళలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలవ్యాప్తంగా వరలక్ష్మి వ్రత వేడుకలు భక్తి వాతావరణంలో కొనసాగాయి.

ప్రమాద బీమా చెక్కు అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని లోత్తునూర్ గ్రామానికి చెందిన లక్కం భాగ్యమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారికి మంజూరైన ప్రమాద బీమా చెక్కును శుక్రవారం బ్యాంకు సిబ్బంది కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకులో సేవింగ్స్ ఖాతాను కలిగి ఉండటంతో పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ప్రమాద బీమా సదుపాయాన్ని పొందారు. దీంతో పథకం కింద మంజూరైన రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును శుక్రవారం బ్యాంకు అధికారులు ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ బి. ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు బీమా సదుపాయాన్ని పొందాలని సూచించారు. తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న బీమా పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రాకేష్‌తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఓదెలలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని వినతి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నగునూరి వెంకట లక్ష్మణ్ మరియు పాలకవర్గానికి వినతి పత్రం అందజేశారు ఓదెల గ్రామంలో బెల్ట్ షాపులు అధికంగా ఉన్నాయని మద్యం ఇష్టానుసారంగా అమ్మడం వలన గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని యువత చెడు దారిన పడుతున్నారని మహిళలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వీటిపై ప్రత్యేక చర్య తీసుకొని బెల్ట్ షాపులు బంద్ చేసి శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపతి శ్రీలత, వార్డు సభ్యులు రాపల్లి రాజయ్య, దూలం సదానందం, అప్పని తిరుపతి, గొర్ల శ్రీనివాస్, ముద్దసాని కిరణ్, పెండం లక్ష్మి ఓదెల, కొండ్ర లక్ష్మణ్, తుడి సురేష్, అసంశెట్టి కృష్ణ, గుండవేని కనకయ్య, మంద రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

మరణించిన కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో తీర్థాల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు తీర్థాల రాములు, నారాయణ, వీరయ్య, కుమార్ లతో పాటు మండలంలో వివిధ గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రభుత్వ విప్పు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్, స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, మడక సర్పంచ్ ఆవాల ప్రసాద్, ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, నాయకులు గడిగొప్పుల సంతోష్, నరేష్ రాచర్ల ఓదెలు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎరువులు యాప్ ద్వారానే బుకింగ్

-సన్న రకం వరి సాగు రైతుల వివరాల నమోదు తప్పనిసరి

పెగడపల్లి, ప్రభాతవార్త:

రైతులకు ఎరువుల సరఫరా, సన్న రకం వరి సాగుకు సంబంధించి వ్యవసాయ శాఖ కీలక సూచనలు చేసింది. ఇకపై ఎరువుల విక్రయ ప్రక్రియను ఫెర్టిలైజర్ యాప్ ద్వారా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ తెలిపారు. రైతులు ముందుగా తమ వివరాలను నమోదు చేయించుకుని, యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకున్న అనంతరం వాటిని పొందాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన సన్న రకం వరి రకాలను సాగు చేస్తున్న రైతుల వివరాలను వ్యవసాయ శాఖ నమోదు చేస్తోంది. డీలర్ల వద్ద నుంచి బీపీటీ 5204, కేఎన్ఎం 1638, జేఎస్ఆర్, హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్ 44, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 7715 రకాల విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు సంబంధిత డీలర్ ద్వారా వివరాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు.సొంతంగా విత్తనం ఉత్పత్తి చేసుకున్న రైతులు, ఇతర రైతుల వద్ద నుంచి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు తమ ప్రాంతానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. ఈ వివరాలను సెప్టెంబర్ 10వ తేదీలోపు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సూచించారు.రైతులందరూ వ్యవసాయ శాఖ సూచనలను పాటించి, నిర్ణీత గడువులోగా తమ వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు.

గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండల కేంద్రం శాస్త్రినగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలుర)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవే శాలకు ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్‌రావు తెలిపారు. ఎంపీసీ, బైపిసి గ్రూపుల్లో ఎస్సీ, ఎస్టి కేటగిరీలకు సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు తమ అసలు ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హత నిబంధనల మేరకు ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్‌రావు కోరారు.

ట్రాన్స్‌కో ఏఈగా హరీష్ రావు బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి విద్యుత్ ఏఈగా ఎన్. హరీష్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అది .కారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రము ఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మం డలంలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమ స్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ఏఈ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలి

తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా)

పెద్దపల్లి, ప్రభాతవార్త:పాఠశాలలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని, వైద్య రంగానికి ఇచ్చినట్లే విద్యారంగంలో పనిచేసే వారికీ ప్రత్యేక చట్టం చేసి భద్రత కల్పించాలని తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) నాయకులు కోరారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి, పెద్దపల్లి జిల్లా విద్యాధికారిని శారదకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల నల్గొండ జిల్లా నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపా రెడ్డి దారుణ హత్య మొత్తం ఉపాధ్యాయ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని కరస్పాండెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రూపా రెడ్డి ఆత్మశాంతికి సంతాప సూచకంగా నివాళులర్పించి మౌనం పాటించారు. ఉపాధ్యాయుల రక్షణకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా అధ్యక్షుడు కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, నాయకులు ఓదేలు అమరేందర్, శ్రీనివాస్, సంజీవ్, కుమార్, మోహన్ రాజ్, శ్రీధర్, ఉమామహేశ్వర్ లతో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, సుమారు 80 మంది పాఠశాలల ఇన్చార్జిలు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు

- నూతన ప్రభుత్వ కార్యాలయ భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పొలాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వం బాధ్యత అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారుశుక్రవారం జిల్లాలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ధరూర్ క్యాంప్‌లో నూతనంగా మంజూరైన పలు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల మరియు ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సి.సి.ఎల్.ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎం .డి. హౌసింగ్ గౌతం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.జగిత్యాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో , మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు, భీమారం తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో,ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు, మాల్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.40 కోట్ల అంచనా వ్యయంతో, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.40 కోట్ల నిధులు మొత్తంగా ఆరు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ.11.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయ భవనాలను నిర్మించడం ద్వారా ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, సౌకర్యవంతంగా అందించేందుకు వీలవుతుందని మంత్రి పేర్కొన్నారు.ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అధికారులు మరియు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అనువైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నూతన భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర శాఖల సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. కార్యాలయాల నిర్మాణంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాలో పరిపాలనా సౌకర్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో శాసన మండలి సభ్యులు ఎల్ .రమణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జగిత్యాల జిల్లా గ్రంథాలయం చైర్మన్ సంఘనభట్ల దినేష్, జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, నరసింహా రావు, జీవాకర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగజ్యోతి, మెట్ పెల్లి మున్సిపల్ చైర్మన్, కోరుట్ల మున్సిపల్ చైర్మన్, రాయికల్ మున్సిపల్ చైర్మన్, ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసియా కరాటే ఛాంపియన్‌షిప్‌కు తెలంగాణ నుంచి నలుగురు

-అమ్మాన్‌లో సెప్టెంబరు 4 నుంచి పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రతిష్ఠాత్మక 2026 ఏకేఎఫ్ క్యాడెట్, జూనియర్, అండర్-21 ఆసియా కరాటే ఛాంపియన్‌షిప్‌కు తెలంగాణకు చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో సెప్టెంబరు 4 నుంచి 11 వరకు జరిగే పోటీల్లో వీరు తెలంగాణ తరఫున బరిలోకి దిగనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ కరాటే-డూ అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ క్రీడాకారులను అభినందించారు.నాలుగు విభాగాల్లో ప్రాతినిధ్యం.....విషాలిరెడ్డి అమ్రాడి, సత్యతేజ బ్రహ్మాండాని , నిష్ఠ గంగిసెట్టి ,శశాంక్ సాత్విక్ లంకె ,ఆసియా స్థాయి పోటీల్లో పాల్గొంటారు.పతకాలు సాధించాలి..... అంతర్జాతీయ వేదికపై ప్రతిభ చాటుతూ పతకాలు సాధించి తెలంగాణతో పాటు దేశానికి మంచి పేరు తీసుకురావాలని మహేష్‌కుమార్‌గౌడ్ ఆకాంక్షించారు.



క్రీడాకారుల తల్లిదండ్రులు, శిక్షకులను కూడా అభినందించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించాలని కోరారు.కోచ్‌లకు అభినందనలుక్రీడాకారుల ఎంపిక వెనుక కృషి చేసిన శిక్షకులు, కరాటే సంఘం ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో భారత ప్రధాన శిక్షకుడు, కేఐఓ సంయుక్త కార్యదర్శి కీర్తన్, కరాటే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్యాల రామస్వామి, సంయుక్త కార్యదర్శి వెంకటేష్, కోచ్ నరేష్, ఎం.శ్రీ వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలి

-తహసీల్దార్‌కు బీజేపీ వినతి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ గడ్డం సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు గృహ నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు కూడా ఇసుక కొరత సమస్యగా మారిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జమ్మికుంట మండలంలోనే ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఇసుక రీచ్ ఏర్పాటు చేయకపోతే ప్రజలతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, మాజీ మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సర్పంచులు కేవిడే కుమార్ స్వామి, గరికడి శ్రీధర్, నాయకులు పుల్లూరి ఈశ్వర్, నాగపురి విక్రమ్, కొట్టాల మల్లేష్, భీమిలి వెంకటేశ్వర్లు, శెట్టి హరీష్, కనబోయిన సమ్మయ్య, భీమిలి కిషన్ రావు, గరిగంటి శ్రీధర్, లింగమూర్తి, శ్రీనివాస్, ఆవుల తిరుప శోక్ తదితరులు పాల్గొన్నారు.



మల్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మల్యాల ,ప్రభాతవార్త:



మల్యాల మండలం కేంద్రం లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాల్నయ భవన నిర్మాణానికి శుక్రవారం జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ మంత్రి అడ్లూరు లక్ష్మ ణ్ కుమార్ తో కలిసి జగిత్యాల కార్యక్రమంలోనే ఏర్పాటుచేసిన శిలాఫలకానికి శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో చొప్పదండి, జగిత్యాల నియోజక వర్గాల ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎలగందుల రమణ, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తోపాటు మల్యాల మండలం అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎరువు...కరువు!

-సింగల్ విండోలో రైతులకు అందని ఎరువు

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని సింగల్ విండో సొసైటీ గోదాము ఉన్నప్పటికీ రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆన్‌లైన్‌లో అప్లైచేసినప్పటికీ మండల కేంద్రంలో సింగల్ విండో గోదాములో యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. గోదాములు ఉండి కూడా వృథాగా ఉన్నాయని, రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని అంటున్నారు సింగల్ విండ పరిధిలోని కొన్ని గ్రామాల్లో యూరియా అందిస్తున్నారు కానీ మండల కేంద్రంలో అంది అందడం లేదు రూ. 267 లు ఉన్న ఒక బస్తాను ప్రైవేట్ డీలర్లుడీలర్ల అధిక రేటుకు అమ్ముతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో అన్ని సింగల్ విండో సొసైటీలో యూరియా లభిస్తుంది కానీ ఒక కొనరావుపేట మండల కేంద్రంలో యూరియా అందించడం లేదంటూ రైతులు ఆరోపిస్తున్నారుఇప్పటికైనాఉన్నతాధికారులు స్పందించి రైతుల కు ఇబ్బంది జరగకుండా సింగల్ విండో గోదాములో యూరియా నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు

ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం

ఎల్లారెడ్డిపేట ఆగస్ట్ 21,ప్రభాత వార్త

విధుల్లో నిరక్ష్యం వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మరికొంత మంది అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు.అధికారులు పద్ధతి మార్చుకోవాలి.. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.అధికారులు తమకు కేటాయించిన హెడ్‌క్వార్టర్లలో నివాసం ఉంటున్నారా లేదా అనే అంశంపై నివేదిక తెప్పించాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రజలతో అధికారులు, సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో చిన్న రెవెన్యూ సమస్యను కూడా అధికారులు గుర్తించి పరిష్కరించాలన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖపై ఉన్న అవినీతి మచ్చను చెరిపేలా అధికారులు పనిచేయాలని అన్నారు. అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలితే సస్పెన్షన్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్లకు సమాచారం ఇవ్వకుండానే ఆకస్మిక తనిఖీలకు వస్తానని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఘనంగా హర్ష టయోటా కార్ల గ్రామీణ మహోత్సవం

ఆత్మకూరు ఎం ఆగస్టు 21 ప్రభాతవార్త ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో హర్ష టయోటా కార్ల ఆధ్వర్యంలో గ్రామీణ మహోత్సవం సందర్భంగా మెయిన్ రోడ్డు వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఎదురుగా శుక్రవారం నాడు సర్పంచ్ బీసు ధనలక్ష్మి మ్మ చందర్ గౌడ్, ఎస్సై ఎన్ లక్ష్మీ మ్మనారాయణ, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హర్ష టయోటా ఆధ్వర్యంలో కొత్త కార్ల కొనుగోలు ఎక్స్చేంజి వ్యాల్యూషన్ యూజ్డ్ కార్లు ఫైనాన్స్ సదుపాయాలు, వంటి ప్రత్యేక సేవలు, అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ గ్రామీణ మహోత్సవం



మరో రెండు రోజుల పాటు ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో కొనసాగుతుందని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హర్ష టయోటా నిర్వాహకులు తెలిపారు.

ఆత్మకూర్ ఎం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా దొంతర బోయిన భాస్కర్ నియామకం

ఆత్మకూరు ఎం ఆగస్టు 21 ప్రభాత వార్త



ఆత్మకూర్ ఎం కాంగ్రెస్ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షునిగా దొంతర బోయిన భాస్కర్ ను ఏకగ్రీవంగా నియమించినందుకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యకు ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డికి, శుభా కాంక్షలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నుకున్నందుకు పార్టీకి సేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 21 (ప్రభాత వార్త):



తిమ్మాపురం గ్రామానికి చెందిన షేక్ రెహమాన్ (53) విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం తన పొలం వద్ద నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రెహమాన్‌కు బోర్‌కు విద్యుత్ సరఫరా కాకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు ఎర్త్ వైరు ఎడమ కాలుకు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు షేక్ అన్వర్ పాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్వపల్లి ఎస్ఐ మధు నాయుడు తెలిపారు.

నేటి రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం కార్యదర్శి పాక జహంగీర్



భువనగిరి రూరల్ ఆగస్టు 21 ప్రభాతవార్త

నేడు మేడ్చల్ జిల్లా శంగిచెర్ల లో నిర్వహించే రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కార్యదర్శి, గౌస్ నగర్ శ్రీ గోపాలకృష్ణ సంఘం చైర్మన్ పాక జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ సంఘం సభ్యులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించి, మాట్లాడారు. గౌస్ నగర్ గ్రామంలో సుమారు 84 మంది సభ్యులుండగా అందులో 42 మందికి మాత్రమే గొర్రెల సబ్సిడీ వచ్చిందని మిగతా 42 మందికి రాలేదని ప్రభుత్వం వెంటనే సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా నగదు బదిలీ ప్రవేశపెట్టి మండల వ్యాప్తంగా అర్హులందరికీ సబ్సిడీ గొర్రెలను అందజేయాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధులు పట్ల గొర్రెల కాపరులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నట్టల నివారణ మందులు, మూతివాపు టీకాలను తక్షణమే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘము ఉపాధ్యక్షులు భూష బోయిన సిద్దులు, పాక రాములు, నాయకులు భూష బోయిన రామకృష్ణ,పాక శ్రీకాంత్, సొసైటీ సభ్యులు భూష బోయిన వీరయ్య, పాక శంకర్ , కొమ్ము నగేష్, భూష బోయిన నరేందర్, పాక అమరేందర్, పాక మహేష్, పాక ప్రసాద్, పాక రాజు, పాక మహేష్,పాక కిష్టయ్య, కొమ్ము భీమయ్య లు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ పునర్ నియామకం

జిల్లా స్థాయిలో అత్యాచారాలు, దాడులు, వివక్షపై పర్యవేక్షణకు కొత్త కమిటీ

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీని ప్రభుత్వం పునర్ నియమించింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే అత్యాచారాలు, దాడులు, వివక్ష తదితర ఘటనలను పర్యవేక్షించడంతో పాటు బాధితులకు న్యాయం, పరిహారం, పునరావాసం, న్యాయ సహాయం సకాలంలో అందేలా సంబంధిత శాఖలు తీసుకుంటున్న చర్యలను ఈ కమిటీ సమీక్షించనుంది.కమిటీకి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, పింగిలి శ్రీపాల్‌రెడ్డి, నెల్లికంటి సత్యం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా ఎస్సీ అక్షాంశ్ యాదవ్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి. సురేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యు. వెంకటయ్య, ఎస్సీసీసీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. శ్యామ్‌సుందర్, జిల్లా వ్యవసాయ అధికారి పుణ్యాల వెంకట రమణారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సి.హెచ్. శ్రీనివాస్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి. సురేష్ సభ్య కార్యదర్శిగా వ్యవహరించనున్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రభుత్వేతర సభ్యులుగా మోటకొండూరు గ్రామానికి చెందిన సూరపంగ శివలింగం, రామన్నపేటకు చెందిన బండారు రవివర్ధన్, అడ్డగూడూరు మండలం చిర్రగూడూరుకు చెందిన మందుల సోమయ్య, తుర్కపల్లి మండలం పెద్దపెద్ద తండాకు చెందిన దానావత్ మోహన్‌బాబు, నారాయణపూర్ మండలం బొటిమీది తండాకు చెందిన మేగావత్ రెడ్యానాయక్‌లను నియమించారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందని ప్రభుత్వేతర సభ్యులుగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి చెందిన కైరంకొండ వినోద్‌కుమార్, భువనగిరి మండలం తిమ్మాపురానికి చెందిన రావుల నందు, రామన్నపేట మండలం బొగారం గ్రామానికి చెందిన గంపల జీవన్‌రెడ్డికి చోటు కల్పించారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై నమోదయ్యే అత్యాచారాలు, దాడులు, వివక్ష కేసుల్లో సంబంధిత శాఖలు తీసుకుంటున్న చర్యలను కమిటీ సమీక్షించనుంది. బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, పునరావాసం, న్యాయ సహాయం సకాలంలో అందుతున్నాయా లేదా అన్న అంశాలను పరిశీలించడంతో పాటు ఎస్సీ, ఎస్టీల రక్షణకు తీసుకుంటున్న చర్యలను పర్యవేక్షించనుంది. కమిటీ కనీసం మూడు నెలలకు ఒకసారి సమావేశమై జిల్లాలో ఎస్సీ, ఎస్టీల పరిస్థితులు, నమోదైన కేసులు, పరిష్కార చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది.

లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వేములపల్లి ,ఆగస్టు 21ప్రభాత వార్త

ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రమణా రెడ్డి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత పారదర్శకంగా, సులభతరంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజ



రామగిరి ప్రభాతవార్త లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో, క్లబ్ అధ్యక్షురాలు లయన్ డా. శరణ్య యాదవ్ నేతృత్వంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ అమ్మవారి వ్రత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం స్త్రీల భక్తి, కుటుంబ శ్రేయస్సు, సిరిసంపదలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన ఆధ్యాత్మిక వేడుక అని అన్నారు. వాయనం పంచుకోవడం ద్వారా మహిళల మధ్య ప్రేమ, ఆత్మీయత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.అలాగే వరలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని ఆమె ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 24న కల్వచర్లలో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం

ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

శ్రీ సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి

శ్రీ సత్యసాయి భజన మండలి, కల్వచర్ల కన్వీనర్ నూక రమేష్



రామగిరి ప్రభాతవార్త భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు-తెలంగాణ ఆధ్వర్యంలో, హైదరాబాద్ యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఈ నెల 24వ తేదీ రామగిరి మండలం, కలవచర్ల గ్రామంలో సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 45 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో పురుషులు, మహిళలకు ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్, వైద్యుల కన్సల్టేషన్, క్యాన్సర్‌పై అవగాహన, కౌన్సెలింగ్ సేవలు అందించడంతో పాటు మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ (రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ), సర్వైకల్ స్క్రీనింగ్ (గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ) పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందని, అందువల్ల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, శ్రీ సత్యసాయి భజన మండలి కల్వచర్ల కన్వీనర్ నూక రమేష్ కోరారు. మొదట వచ్చే 150 మందికి మాత్రమే పరీక్షలు నిర్వహించబడతాయి. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 23వ తేదీ లోపు సాయి నిలయం, శ్రీ సత్యసాయి భజన మందిరం, కల్వచర్లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:9491144849 + 9381377025 + 9014350145. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కల్వచర్లలోని సాయి నిలయంలో శ్రీ సత్యసాయి భజన మండలి కల్వచర్ల కన్వీనర్, విశ్రాంత సింగరేణి అధికారి నూక రమేష్, శ్రీ సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, సేవాదల్ కో ఆర్డినేటర్ హన్మంతరావు, సత్యసాయి భజన మండలి సభ్యులు కొలిపాక సారయ్య, గరిగంటి రాజు, తోట ప్రసాద్, కొండ సమ్మయ్య, గుండ శంకరయ్య, పుల్లూరి అన్వేష్ తదితరులు తెలిపారు.

ఎదురుగట్ల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఎదురుగట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం త్వరలోనే నూతన శోభను సంతరించుకోనుంది. ఆలయానికి వచ్చే భక్తుల వసతుల కొరతను తీర్చి, దేవస్థానాన్ని ఒక మోడల్ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.స్థానిక దాతల ఉదార స్వభావం, సహకారంతో ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపానికి రేకుల షెడ్ నిర్మాణం, శ్రీవారి పుష్కరిణి సుందరీకరణ, నూతన శౌచాలయాలు, మరియు ప్రత్యేక గోశాల నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. కళ్యాణ మండపంలో షెడ్ నిర్మాణంతో శుభకార్యాలకు, పూజలకు వచ్చే భక్తులకు ఎండ,వర్షాల వల్ల కలిగే వాతావరణ ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోను న్నాయి. అలాగే గోశాల ఏర్పాటు ద్వారా గోసంరక్షణ చేపట్టడంతో పాటు ఆలయానికి మరింత ఆధ్యాత్మిక వాతావరణం సమకూరనుంది.ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ పంచాయతీ సర్పంచ్ కడారి సంధ్య తిరుపతి, ఉపసర్పంచ్ పొన్నం మహేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి



గంగాధర్, దేవస్థాన కమిటీ చైర్మన్ నెరేళ్ల రాజయ్య, వైస్ చైర్మన్ పొన్నం రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జడ నరేష్, కోశాధికారి కోడం గంగాధర్, డైరెక్టర్లు నరెడ్ల రాఘవ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.దేవస్థాన అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి, క్షేత్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పాలకమండలి సభ్యులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

- పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేయద్దు.
- లాటరల్ ఎంట్రీ విధానం రద్దు చేయవద్దు .
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్.

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ కి అప్పగించవద్దని, ప్రభుప్వాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లో ఐటీఐ, ఏటిసిలతో కలిసి డిప్లొమా కోర్సులను అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లాటరల్ ఎంట్రీ విధానం రద్దు చేయవద్దని ఏఐఎస్ఎఫ్, జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ స్కిల్ యూనివర్సిటీ పేరిట కొత్త పాలసీ తీసుకువచ్చి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే కుట్ర సరికాదని, దీని ద్వారా పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ పూర్తిగా అధ్యాపకుల నియామకాల నుంచి మొదలుకొని అడ్మిషన్ల వరకు కూడా మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల్లోకి వెళుతుందని, పాలిటెక్నిక్ కాలేజీలను సాంకేతిక విద్యాశాఖ పరిధి నుంచి తొలగించి, ఉద్యోగులను శక్తిశాఖలో విలీనం చేస్తే ఇంజినీరింగ్ కాలేజీలు అనుమతులెలా ఇస్తారని ప్రశ్నించారు. దశాబ్దాలుగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, దీనికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం సరికాదని ప్రశ్నించారు? ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో తక్కువ ఫీజుతో విద్యను అందిస్తున్నప్పుడు వాటికి అవసరమైన నిధులు, ల్యాబ్‌లు, సిబ్బంది కల్పించకుండా కొత్తగా ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ వ్యవస్థలో విలీనం చేయడానికి ఎందుకు ప్రోత్సహిస్తున్నారనీ, స్కిల్ యూనివర్సిటీ కౌన్సిల్ లో ఏడుగురు కూడా పారిశ్రామిక వేత్తలు ఉన్నారని, వారే ప్రభుత్వ విద్యను అందులో పాలిటెక్నిక్ విద్యను వ్యాపార మాయం చేసే కుట్ర చేస్తున్నారని, ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీ ద్వారా విద్యార్థులు కార్మికులుగా మారే అవకాశం ఉందని, వేలాది మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసి పాలిటెక్నిక్ లో జాయిన్ అవుతే నేడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని చూసి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్నారని ప్రభుత్వం వారికి అధిక సదుపాయాలు కల్పించి, అధ్యాపకుల భర్తీ, ల్యాబ్ ల ఆధునీకరణ, వర్క్ షాప్ ల నిర్వహణ, హాస్టల్ అభివృద్ధి చేయాలి కానీ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేయాలని, జీవో నెంబర్ 97 ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లాటరల్ ఎంట్రీ విధానం రద్దు చేయవద్దని, పాలిటెక్నిక్ కాలేజీలను సాంకేతిక విద్యాశాఖ పరిధి నుంచి తొలగించి, ఉద్యోగులను శక్తిశాఖలో విలీనం చేయవద్దని, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేయద్దని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని మచ్చ రమేష్ హెచ్చరించారు.

వర్షాలు సంమృద్ధిగా కురవాలని సూరమ్మకు పూజలు

రుద్రంగి, ప్రభాతవార్త :

వర్షాలు సంమృద్ధిగా కురవాలని మండలం కేంద్రంలో అన్ని కుల సంఘాల ప్రజలు శుక్రవారం సూరమ్మ దేవతకు భక్తి శ్రద్ధలతో నైవేద్యంసమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. రుద్రంగి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోని బుగ్గ వద్ద గల సూరమ్మ ఆలయానికి కుల సంఘాల ప్రజలు వెళ్ళి నైవేద్యంసమర్పించి, మొక్కులు చెల్లించారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు నాయకులతో కలిసి సూరమ్మ దేవతకు భక్తి శ్రద్ధలతోపూజల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురిసి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ కుల సంఘాపెద్దలు భక్తి శ్రద్ధలతో శ్రావణమాసంలో సూరమ్మకు నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుందని తెలిపారు. సూరమ్మకు సమర్పించిన నైవేద్యంనుగ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో బుగ్గవద్ద గ్రామ ప్రజలకు వనభోజనాలు నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామివారిని



దర్శించికొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ,నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, మాడిశెట్టి కృపాల్, దయ్యాల కమలాకర్, ఉప్పులూటి గణేష్, కంటె రెడ్డి, దుబ్బ రవి, బోయిని చంద్రయ్య, కాదాసులక్ష్మణ్, గంగారెడ్డి, గంగాధర్, ఎనుగు రాజు, యువకులు, మహిళలతో పాటు అన్ని కుల సంఘాల ప్రజలు పాల్గొన్నారు.

రైతులు తప్పనిసరిగా బుకింగ్ చేసుకోవాలి

- వ్యవసాయ అధికారిని అనూష

ముస్తాబాద్, ప్రభాతవార్త:

ఎరువుల విక్రయాల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్ ఆగస్టు 21, 2026 నుంచి అందుబాటులోకి వచ్చిందని ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు.ఇకపై యూరియా,డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని రకాల ఎరువులను ఈ సెంట్రల్ యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు.రైతులు ఆధార్ లేదా రైతు రిజిస్ట్రేషన్ ఐడీ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు.యాప్‌లో లాగిన్ కావడానికి ప్రతి రైతు ముందుగా రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడంతో పాటు, రిజిస్ట్రేషన్ సమయంలో నమోదు చేసిన మొబైల్ నంబర్‌నే ఉపయోగించాలి అని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తి కాని రైతులు వెంటనే ఏఈఓలను లేదా మీసేవ కేంద్రాలను సంప్రదించి నమోదు చేసుకోవాలని కోరారు.రైతులు తమ మొబైల్‌లోని ప్లేస్టోర్‌లో ఎఫ్ఎఫ్ఎస్ అని టైప్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పత్రిక ప్రకటనలోతెలిపారు.ముస్తాబాద్ మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎరువుల బుకింగ్‌ను సెంట్రల్ యాప్ ద్వారానే చేసుకోవాలని ఆమె సూచించారు.

ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిన దేశాయి పల్లి రహదారి

- శాశ్వత పరిష్కారం చూపాలి అని పలువురి ఆవేదన

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త :



బోయిన్‌పల్లి మండలం లోని దేశాయిపల్లి నుండి కొదురుపాక వెళ్ళు రహదారి లో దేశాయిపల్లి బ్రిడ్జి వద్ద ఉన్న మట్టి రహదారి భారీ లోడ్ తో వాహనాలు వెళ్లడం వల్ల తీవ్ర ఇబ్బంది కరంగా మారి గురువారం వాహనాలు రహదారిలో పోసిన మట్టిలో దిగబడ్డాయి అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రహదారి తాత్కాలికమైన పరిష్కారం కాకుండా దీర్ఘకాలికంగా ప్రజలకు వాహనదారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం నూతన రోడ్డును ఈ ప్రాంతంలో వేసినట్టు అయితే భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రావు అని ప్రభుత్వం దీనిపై దృష్టిసారించి నూతనరోడ్డు పనులు ప్రారంభించి దీనిని పూర్తి చేసి అందుబాటులో తేవాలని కోరుతున్నారు.

వార్డు సభ్యులకు గౌరవ వేతనాలు ఇవ్వాలి

- వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు గౌరవ వేతనం 5000 అమలు చేయాలని వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు.న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు నిరంతరం తమ వార్డులలో ఎన్నో పనులు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని వార్డు సభ్యులకు ఇతర నాలుగు రాష్ట్రాలలో గౌరవ వేతనం అమలు పరుస్తున్నారని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్డు సభ్యులకు వేతనాలు అమలు చేయాలని కోరారు. త్వరలో వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ నాగుల సాంబయ్య గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంగాధర గంగ జమున. వెంకటరమణ, కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కామెర తిరుమల , సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అమ్మిగల్ల గోపాల్. శేఖర్ ,రాజు,రమేష్, ఎదురుగట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట నూతన ఎస్సైగా రామ్మోహన్ పదవి బాధ్యతలు స్వీకరణ

ప్రభాతవార్త, కోనరావుపేట

కోనరావుపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా రామ్మోహన్, శుక్రవారం రోజున పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కోనరావుపేటకు వచ్చారు. ఆయనకు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ కోనరావుపేట పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కఠినంగా అరికడతామని హెచ్చరించారు. యువతను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు. కోనరావుపేటను నేర రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి అందరి సహకారం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

